WWW.KALAMNIGHA.COM

# కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శనివారం 5 ఏప్రిల్ 2025

సంపుటి: 14, సంచిక: 363 పేజీలు 8, వెల: 4.00


Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## రిజిస్ట్రార్ కార్యాలయాల్లో... స్లాట్ బుకింగ్

స్లాట్ విధానం ప్రారంభించిన మంత్రి అనగాని



2




2

ఈ కేవైసీ పూర్తికాని...

## రేషన్ కార్డులు రద్దు

కేవైసీ గడువు ఏప్రిల్ 30 వరకు పొడిగింపు

# ప్రాథమిక దశలోని విద్యతోనే పునాది

### ఆచరణ యోగ్యమైన విధానపత్రంపై దృష్టి సారించాలి



ప్రస్తుత వ్యవస్థలో లోపాలు.. తీసుకురావల్సిన సంస్కరణలపై రేవంత్ దృష్టి

- మెరుగైన విద్యావ్యవస్థకు నిధుల కొరత లేదు
- క్షేత్రస్థాయి పరిశీలనతో పాలసీ సిద్ధం చేయాలి
- పేదలకు దోహదపడేలా సలహాలు సూచనలు ఇవ్వండి
- ప్రభుత్వ పాఠశాలల్లో బోగస్ టీచర్లను ఏరి వేయండి
- మేధావులు ఆచరణకు దూరంగా ఉండకుండా బోధించాలి
- అధికారులు, ఎన్జీవోలతో రేవంత్ సమీక్ష

**హైదరాబాద్ ఏప్రిల్ 4(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యావ్యవస్థ రూపకల్పనకు ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమని సీఎం తెలిపారు. మనకు ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని సీఎం సూచించారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని,అదే సమయంలో అది ఆచరణకు దూరంగా ఉండకుండా చూసుకోవాలని సీఎం హితవు పలికారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు.. తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్

..మిగతా 2లో




విద్యార్థి, పౌర సంఘాలతో...

## మంత్రుల కమిటీ భేటీ

### గచ్చిబౌలి భూ సమస్యలకు త్వరలో చెక్ పెట్టేందుకు కసరత్తు

### సచివాలయంలో మంత్రుల కమిటీ భేటీ

### సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కార్యాచరణ

**హైదరాబాద్ ఏప్రిల్ 4(నిఘా న్యూస్):** హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఎస్, రెవెన్యూ ,జీహెచ్ఎంసీ,అటవీ ,హెచ్ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో నివేదిక తయారీపై సీఎస్ ఫోకస్ పెట్టారు. కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోమ శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతి కుమారి, అటవీ,రెవెన్యూ, హెచ్ఎండిఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి

..మిగతా 2లో

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ కసరత్తు



ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ రజతోత్సవ సభ కార్యక్రమాలపై దిశానిర్దేశం

2

## బంగ్లా ప్రధానిని హెచ్చరించిన మోడీ



### హిందువుల రక్షణపై దృష్టి పెట్టండని విజ్ఞప్తి

**బ్యాంకాక్ ఏప్రిల్ 4(నిఘా న్యూస్):** బంగ్లాదేశ్‌లో హిందువుల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని భారత్ కోరింది. ఈ మేరకు థాయిలాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్‌తో భేటీలో నిర్మొహమాటంగా ఈ విషయం చెప్పారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి మహ్మద్ యూనస్, భారత ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. థాయ్‌లాండ్ బ్యాంకాక్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో ఇరువురు నాయకులు సమావేశమయ్యారు. రెండు

దేవుడు భూములు దోచుకుంటే

## శిక్ష తప్పదు

### వక్ఫ్ బిల్లు ఆమోదంతో ఆస్తుల పరిరక్షణ, జవాబుదారీతనం: పవన్ కళ్యాణ్



**అమరావతి ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** తాను 2008-2009 చట్టం చెప్పినట్లుగా, దేవుని ఆస్తి దోచుకోవడం కేవలం దేశ ద్రోహం కంటే ఎక్కువని, ఇది దేవుడికి ద్రోహమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంటు ఉభయ సభల ద్వారా ఆమోదం పొందడం కేవలం పార్లమెంటరీ విజయం కంటే ఎక్కువ ప్రతిబింబిస్తోందని ఇది న్యాయం, పారదర్శకత, జవాబుదారీతనం వైపు ఒక చారిత్రాత్మక అడుగు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లును చట్టవిరుద్ధమైనదిగా పేర్కొన్న ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లులో ముస్లిమేతరుల ప్రమేయం ఎంత మాత్రం లేదని స్పష్టం చేశారు. ముస్లింల హక్కులను హరిస్తామన్న ప్రతిపక్షాల ఆరోపణలనూ ఖండిరచారు. ముస్లింల్లోని అన్ని తెగల వారి హక్కులను పరిరక్షించేందుకే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ బిల్లుతో వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతతో పాటు జవాబుదారీతనం

..మిగతా 2లో

## వక్ఫ్ బిల్లుతో సామాజిక న్యాయం

### ఉభయ సభల ఆమోదంపై ప్రధాని హర్షం


### చారిత్రాత్మక మలుపు అని పేర్కొన్న మోడీ



**న్యూఢిల్లీ ఏప్రిల్ 4(నిఘా న్యూస్):** వక్ఫ్ సవరణ బిల్లు-2025 ఎట్టకేలకు పార్లమెంటు ఆమోదం పొందడంతో ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రక ఆవశ్యకత ఉన్న బిల్లు అని తెలిపారు. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతో పాటు-అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాల నడుమ ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించాయి. తొలుత బుధవారం సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఆమోదించగా, గురువారం రాజ్యసభలో 12 గంటల పాటు చర్చించిన తరవాత బిల్లు ఆమోదం పొందింది. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ఇదో చరిత్రాత్మక మలుపు అని హర్షం వ్యక్తంచేశారు. కొన్ని దశాబ్దాలుగా

..మిగతా 2లో

## ఏపీ సచివాలయంలో అగ్నిప్రమాదం



### అదుపులోకి వచ్చిన మంటలు

**అమరావతి ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** ఏపీ సచివాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. రెండో బ్లాక్‌లో బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే ఎస్పీఎఫ్ సిబ్బంది వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సచివాలయంలోని రెండో బ్లాక్‌లోనే డిప్యూటీ సీఎం

..మిగతా 2లో



## వక్ఫ్ బిల్లుపై సుప్రీంను ఆశ్రయిస్తాం

### కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ వెల్లడి

**న్యూఢిల్లీ ఏప్రిల్ 4(నిఘా న్యూస్):** కేంద్రం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును ముందునుంచీ కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. ఇది రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించింది. ఈ క్రమంలో పార్లమెంటులో

..మిగతా 2లో

## సీఎం రేవంతును... క్షమించని మూగ జీవాలు

హెచ్‌సీయూ భూములను లాక్కోవాలని చూస్తున్న సీఎం

ప్రజా సంక్షేమం కన్నా రియల్ ఎస్టేట్ రంగంపైనే సీఎం దృష్టి

వరంగల్ సభ సన్నాహక సమావేశంలో హరీష్ రావు



2

# ప్రాథమిక దశలోని విద్యతోనే పునాది

మొదటి పేజీ తరువాయి...

రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ప్రాథమిక విద్య స్థాయిలో ఎలాంటి సంస్కరణలు అవసరమన్న అంశంపై చర్చించారు. జీవన ప్రమాణాలు పెంచే విధంగా విద్యావిధానం ఉండాలని అధికారులకు సూచించారు. భాషతోపాటు, విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెరిగేలా ఈ పాలసీ ఉండాలన్నారు. ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఎంత ఖర్చయినా కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడబోదన్నారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సీఎం సూచించారు. వివిధ రాష్ట్రాల్లోని పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా



వివరించారు. 1960 దశకం నుంచి ప్రస్తుతం వరకు విద్యా వ్యవస్థలోని తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనా ధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ వివరించారు. విద్యా వ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు, చారకొండ వెంకటేష్, కె.జ్యోత్స్న శివారెడ్డి, పలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ పలు కీలక సూచనలు చేశారు. విద్యా వ్యవస్థలో 1960 నుంచి చోటు చేసుకున్న మార్పులు ఏవిధంగా నష్టం కలిగించాయో వివరించారు. బోధన ప్రమాణాలు ఏవిధంగా ఉండాలన్న దానిపై పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు సీనియర్ నేత కె.కేశవరావు కూడా కొన్ని సూచలను చేశారు. వీటన్నింటినీ క్రోడీకరిస్తూ ఆచరణయోగ్యమైన పాలసీని తయారు చేయాలని సీఎం విద్యాశాఖను ఆదేశించారు.

## ఈ కేవైసీ పూర్తికాని...
# రేషన్ కార్డులు రద్దు

### కేవైసీ గడువు ఏప్రిల్ 30 వరకు పొడిగింపు



హైదరాబాద్ ఏప్రిల్ 4(నిఘా న్యూస్): రేషన్ కార్డుదారులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డుదారుల కోసం ఇకెవైసి ఈ ప్రక్రియ గడువును మళ్లీ పొడిగించింది. ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ వరకు దీనిని పొడిగించినట్లు ప్రకటించింది. అసలు అయితే మార్చి 31వ తేదీ వరకు ఈ గడువు విధించిన సంగతి తెలిసిందే. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్ధిదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకతను నిర్ధారించడం, అలాగే అర్హత లేని వ్యక్తుల దుర్వినియోగాన్ని నివారించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పొడిగింపు వల్ల ఇప్పటి వరకు పూర్తి చేయని రేషన్ కార్డుదారులు ఏప్రిల్ 30 వరకు ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చునని సూచించింది. అధికారులు సైతం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించింది. ఎందుకంటే మరోసారి గడువు పొడిగించే అవకాశం ఉండక పోవచ్చని వివరిస్తున్నారు. పూర్తి చేయని వారి రేషన్ కార్డులు రద్దు కావచ్చునని స్పష్టం చేస్తుంది. దీని వల్ల ఉచిత రేషన్ సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొంది. ఈ విషయంలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం గత కొన్ని నెలలుగా ప్రచారం నిర్వహిస్తోంది. ఈ ప్రక్రియను సులభంగా పూర్తి చేయడానికి రేషన్ షాపులు, ఆధార్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లను సంప్రదించవచ్చునని కేంద్రం స్పష్టమైన వివరణ ఇచ్చింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అందుకు గడువు సైతం విధించింది. ఈ గడువు పూర్తయిన వెంటనే, ప్రభుత్వ సిబ్బంది విచారణ చేపట్టి, అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు ఒక్క రేషన్ కార్డు సైతం మంజూరు చేయలేదంటూ ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డు మంజూరు చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన హామీ ఇచ్చిన విషయం విదితమే.

# వక్ఫ్ బిల్లుపై సుప్రీంను ఆశ్రయిస్తాం

మొదటి పేజీ తరువాయి...

బిల్లుకు ఆమోదం లభించిన క్రమంలో తాజాగా దీనిపై కాంగ్రెస్ పార్టీ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ బిల్లును తాము సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఇండియా కూటమి అతిత్వరలో వక్ఫ్ సవరణ బిల్లును సుప్రీం కోర్టులో సవాల్ చేయనుంది. భారత రాజ్యాంగంలోని సూత్రాలు, నిబంధనలపై దాడి చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని మేం ప్రతిఘటిస్తూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా సీఏఏ, ఆర్టీఐ, ఎన్నికల నియమాలపై గతంలో అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేసిన విషయాన్ని రమేశ్ గుర్తుచేశారు. ప్రస్తుతం అవి విచారణలో ఉన్నాయని తెలిపారు. ఈ బిల్లును అటు సోనియా, రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది మైనార్టీలకు ముఖ్యంగా ముస్లింలకు వ్యతిరేకమైనది వాదించారు. వక్ఫ్ సవరణ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. గురువారం ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టగా అర్ధరాత్రి దాటే వరకూ దీనిపై విస్తృత చర్చ జరిగింది. అనంతరం జరిగిన ఓటింగ్‌లో ఈ బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. ఇక, రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత చట్టంగా మారనుంది.

## బంగ్లా ప్రధానిని
# హెచ్చరించిన మోడీ

మొదటి పేజీ తరువాయి...

దేశాల మధ్య సానుకూల, నిర్మాణాత్మక సంబంధం అవసరాన్ని ప్రధాని మోడీ యూనస్‌కి తెలియజేశారు. అదే సమయంలో పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడటాన్ని నివారించాలని కోరారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ విలేకరుల సమావేశంలో చెప్పారు. భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాల గురించి యూనస్ వ్యాఖ్యలు చేసిన కొన్ని రోజుల తర్వాత ప్రధాని మోడీ నుంచి యూనస్‌కి హెచ్చరిక లాంటి సూచన రావడం గమనార్హం. ఇటీవల ఈశాన్య రాష్ట్రాల్లోకి మీ ప్రభావాన్ని విస్తరించాలని చైనాను యూనస్ కోరుతున్న వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. యూనస్ తీరుపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తాజాగా, మోదీ–యూనస్ భేటీలో బంగ్లాదేశ్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్ నిబద్ధతను ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. గతేడాది షేక్ హసీనా పదవి నుంచి దిగిపోయినప్పటి నుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. బంగ్లాదేశ్ వ్యాప్తంగా హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు జరిగాయి. ఈ దాడుల పట్ల భారత్ తన అభ్యంతరాన్ని బంగ్లాదేశ్‌కి తెలిపింది. దాడులను అడ్డుకోవాలని సూచించింది. ఈ భేటీలో ప్రజాస్వామ్య, స్థిరమైన, శాంతియుత, ప్రగతిశీల, సమ్మిళిత బంగ్లాదేశ్‌కు భారతదేశం మద్దతు ఇస్తుందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. బంగ్లాదేశ్‌తో సానుకూల, నిర్మాణాత్మక సంబంధాన్ని ఏర్పరచుకోవాలనే భారతదేశం ఆకాంక్షను ప్రొఫెసర్ యూనస్ నొక్కిచెప్పారని మిస్రి అన్నారు. సరిహద్దు భద్రతపై ఇద్దరు నేతలు చర్చించారు. అక్రమ చొరబాటులను నిరోధించడానికి చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రధాని మోడీ చెప్పారు. బంగ్లాదేశ్ లోని హిందువులు సహా మైనారిటీ–ల భద్రతపై ప్రధాని తన ఆందోళన వ్యక్తం చేసినట్లు మిస్రీ వెల్లడించారు.

# ఏపీ సచివాలయంలో అగ్నిప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

పవన్‌కల్యాణ్, మంత్రులు అనిత, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ పేషీలు ఉన్నాయి.

### పూర్తిస్థాయి విచారణకు హోంమంత్రి ఆదేశం

ఈ ఘటనపై హోంమంత్రి మంత్రి అనిత ఆరా తీశారు. బ్యాటరీలు ఉండే ప్రదేశంలో ప్రమాదం జరిగినట్లు అధికారులు ఆమెకు వివరించారు. ఘటనపై పూర్తిస్థాయి విచారణకు మంత్రి ఆదేశించారు. బ్యాటరీ, యూపీఎస్ రూమ్‌లో ఫైర్ అలారం లేకపోవడంపై అనిత ఆరా తీశారు. సచివాలయంలోని అన్ని బ్లాక్‌ల్లో ఫైర్ అలారాలను తనిఖీ చేయాలని సూచించారు. మరోవైపు ఈ ప్రమాదంపై తుళ్లూరు పీఎస్‌లో కేసు నమోదైంది.

## దేవుడు భూములు దోచుకుంటే
# శిక్ష తప్పదు

మొదటి పేజీ తరువాయి...

పెరుగుతుందన్నారు. "బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టే ముందు మేం రాష్ట్ర ప్రభుత్వాలు, మైనారిటీ కమిషన్లు, వక్ఫ్ బోర్డులతో సంప్రదింపులు జరిపాం. బిల్లు పరిశీలనకు జేపీసీని ఏర్పాటు చేశాం. సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఈ బిల్లును ఆమోదించిందని రిజిజు చెప్పారు. ప్రస్తుతం దేశంలో 8.72 లక్షల వక్ఫ్ ఆస్తులు ఉన్నాయన్నారు. 2006లో 4.9 లక్షల వక్ఫ్ ఆస్తుల ద్వారా రూ.12 వేల కోట్ల ఆదాయం వస్తుందని సచార్ కమిటీ అంచనా వేసిందని, అంటే ప్రస్తుతం ఆయా ఆస్తుల ద్వారా ఎంత ఆదాయం వస్తుందో ఊహించుకోవచ్చని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల నిర్వహణలో లోపాలను, దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకే ఈ సవరణ బిల్లును తెచ్చినట్లు చెప్పారు. కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని, వక్ఫ్ ఆస్తులన్నీ ముస్లింలకు మాత్రమే చెందుతాయని స్పష్టంచేశారు. ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా 284 సంస్థలు తమ అభిప్రాయాలను తెలిపాయని, కోటి మందికి పైగా ప్రజలు వినతిపత్రాలు అందించారని వెల్లడిరచారు. అందరితో సంప్రదింపులు జరిపిన తర్వాతే మైనారిటీ వ్యవహారాల శాఖ ఈ సవరణ బిల్లును రూపొందించిందని రిజిజు స్పష్టం చేశారు. సభ్యులందరూ బిల్లుకు మద్దతు తెలుపుతారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు సయ్యద్ నజీర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్వేషాలు రెచ్చగొట్టి, మతపరమైన ఏకీకరణ కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అబద్ధాల ఆధారంగా సవరణ బిల్లును రూపొందించారని, ఆరు నెలలుగా బీజేపీ వక్ఫ్ బిల్లుపై దుష్ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో ఎన్డీయే పరిపాలన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి తన నిబద్ధతను మరోసారి నిరూపించు కుందన్నారు. సంవత్సరాలుగా, వక్ఫ్ బోర్డుల కార్యకలాపాల గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయన్నారు. వక్ఫ్ బోర్డు సవాళ్లను పరిష్కరించడం, పారదర్శకతను పెంచడం, వక్ఫ్ ప్రయోజనాలు పేద ముస్లింలకు చేరేలా చూడటం, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించడం వైపు ఈ సవరణ ఒక ముఖ్యమైన అడుగు అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ బిల్లుపై ఏకపక్ష నిర్ణయం కాకుండా, ఈ బిల్లును లోక్‌సభలో దాదాపు 12 గంటలు, అలాగే రాజ్యసభలో దాదాపు 14 గంటలు పూర్తిగా చర్చలు జరిగాయని, ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రతి ఆందోళనను పరిష్కరించారని, ప్రతి ప్రశ్నకు సమాధానం ఇచ్చారని పవన్ కల్యాణ్ అన్నారు. బాధ్యతాయుతమైన, రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వం ఇలా పనిచేస్తుందని వ్యాఖ్యానించారు. ఈ ముఖ్యమైన బిల్లును ప్రవేశపెట్టడంలో మార్గనిర్దేశం చేయడంలో నాయకత్వం వహించినందుకు పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల సంక్షేమ మంత్రి కిరణ్ రిజిజు, హోం మంత్రి అమిత్ షా, రాజ్యసభలో ఎన్డీయే నాయకుడు జేపీ నడ్డాలకు తాను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. కొత్త చట్టం కేవలం చట్టం కంటే ఎక్కువని ఇది ఒక నైతిక వైఖరి అని అన్నారు. ఇది పవిత్ర ఆస్తులను రక్షించడం, వక్ఫ్ బోర్డును బలోపేతం చేయడం, న్యాయమని, న్యాయానికి ఎన్డీయే ప్రభుత్వం నిబద్ధతను ప్రదర్శించడం గొప్ప విషయమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కాగా వక్ఫ్ సవరణ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. సుదీర్ఘ చర్చ అనంతరం గురువారం అర్ధరాత్రి దాటాక సభ మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది. ఈ బిల్లును బుధవారం అర్ధరాత్రి దాటాక లోక్‌సభ ఆమోదించిన సంగతి తెలిసిందే. లోక్‌సభలో 288–232 ఓట్లతో బిల్లుకు ఆమోదం లభించింది.



# వక్ఫ్ బిల్లుతో సామాజిక న్యాయం

మొదటి పేజీ తరువాయి...

వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందని పేర్కొన్న ఆయన తాజా బిల్లుతో ఇన్నాళ్లూ అట్టడుగున ఉండిపోయిన వర్గాలకు మేలు చేకూరుతుందని వ్యాఖ్యానించారు. వారి గళం వినిపించే అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకత లోపించాయి. ముఖ్యంగా ముస్లిం మహిళలు, పేద ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీసింది. ఇప్పుడు పార్లమెంట్‌లో ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయ్యింది. ఈ బిల్లుతో ఇప్పుడు సామాజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి మనం ప్రవేశిస్తున్నాం. ప్రతి పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి మేం కట్టు–బడి ఉన్నాం. ఇదే మార్గంలో పయనిస్తూ బలమైన, సమ్మిళిత భారత్‌ను కలిసి నిర్మిద్దామని ప్రధాని పిలుపునిచ్చారు. ప్రస్తుతం బిమ్‌స్టెక్ సదస్సు నిమిత్తం థాయ్‌లాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించారు. వక్ఫ్ సవరణ బిల్లు, ముసల్మాన్ వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడం ఓ చరిత్రాత్మక మలుపు అని పేర్కొన్నారు. సామాజిక,ఆర్థిక న్యాయం, పారదర్శకత, సమ్మిళిత వృద్ధి కోసం మన సమష్టి అన్వేషణలో ఓ కీలక ఘట్టం అని అభివర్ణించారు. ఇలాంటి చట్టాల బలోపేతం కోసం సహకరించిన కమిటీ సభ్యులు, చర్చల్లో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞతలుతెలిపారు. ఇందులో సవరణల కోసం పార్లమెంటరీ కమిటీకి తమ విలువైన సూచనలు పంపిన పౌరులకు ప్రత్యేక ధన్యవాదాలని ప్రధాని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. సుదీర్ఘ చర్చ తర్వాత బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లు, 'ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహర) బిల్లు'కు గురువారం రాజ్యసభ ఆమోదముద్ర వేసింది. ఇక, రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత చట్టంగా మారనుంది. వక్ఫ్ బిల్లు పేరును యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ బిల్లుగా (ఉమీద్–యుఎంఈఈడీ)గా ప్రభుత్వం పేర్కొంది.



## బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై
# కేసీఆర్ కసరత్తు

### ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ
### రజతోత్సవ సభ కార్యక్రమాలపై దిశానిర్దేశం

హైదరాబాద్ ఏప్రిల్ 4(నిఘా న్యూస్): హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నేతలతో మాజీ సీఎం , బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశం అయ్యారు. ఎర్రవల్లిలోని తన నివాసంలో బీఆర్ఎస్ నేతలతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ రజతోత్సవ కార్యక్రమాలపై బీఆర్ఎస్ నేతలతో చర్చించారు. వరంగల్‌లో ఏర్పాటు చేయబోయే మహాసభకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్యకర్తలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయట్లేదని, హామీలు అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నేతలకు కేసీఆర్ చెప్పినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలని ఎప్పటికప్పుడూ ఎండగడుతూ ప్రజలకు అండగా ఉండాలని బీఆర్ఎస్ నేతలకు అధినేత కేసీఆర్ తెలిపినట్లు సమాచారం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్లు తెలుస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు ఆదేశాలను బీఆర్ఎస్ నేతలు అధినేత కేసీఆర్‌కు దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. ఎమ్మెల్యేల అనర్హత అంశంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది.

## రిజిస్ట్రార్ కార్యాలయాల్లో...
# స్లాట్ బుకింగ్

### స్లాట్ విధానం ప్రారంభించిన మంత్రి అనగాని

అమరావతి ఏప్రిల్ 4(నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లోని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 'స్లాట్ బుకింగ్' విధానం ప్రారంభం అయింది. స్లాట్ బుకింగ్ విధానాన్ని మంత్రి అనగాని సత్యప్రసాద్ శుక్రవారం ఉదయం సచివాలయంలో ప్రారంభించారు. తొలి విడతలో భాగంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని ప్రధాన రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. మిగిలిన రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ చివరి లోగా దశలవారీగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ వ్యాపారులు, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. పరిపాలనా విధి విధానాలు అందరికి అందుబాటు–లో ఉండాలని సీఎం చంద్రబాబు ఎప్పుడూ చెప్తుంటారు. పేదలకు న్యాయం జరగాలన్న లక్ష్యంతో పని చేస్తున్నాం. వ్యాపారులు, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు. వ్యాపారస్థులు, బిల్డర్లు అందరూ స్టేక్ హోల్డర్లుగా ఉండే రెవెన్యు శాఖలో స్లాట్ బుకింగ్ సౌకర్యం ఏర్పాటు జరిగింది. ఇక నుంచి రోజుల తరబడి వేచి చూసే అవకాశం లేకుండా రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేస్కోవచ్చు. అమ్మకదారులు, కొనుగోలుదారులు, సాక్షులు, ఇలా అందరికీ ఇబ్బంది లేకుండా స్లాట్ బుకింగ్ విధానం అందుబాటులో ఉంటుంది. మంచి ఫలితాలు ఇవ్వాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. 26 జిల్లా కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ సౌకర్యం ఉంటుంది. 290 కి పైగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందుబాటు–లో ఉంటుంది. రెవెన్యూ కోసం ప్రజల్ని ఇబ్బంది పెట్టే అవసరం ప్రభుత్వానికి లేదు. భూ వివాదాలు లేకుండా సంస్కరణలు తీసుకువస్తున్నాం. పారదర్శకంగా ఉండడం కోసమే మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నాం. అభివృద్ధి కోసం నాలా చట్టాన్ని కూడా తీసేసి కొత్త విధానం తెస్తున్నాం. భూ పరిపాలన, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్లో మంచి సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. 'రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఎన్నో సంస్కరణలు తీసుకువస్తున్నాము. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవినీతి తగ్గేలా చర్యలు చేపడుతున్నాం. అందులో భాగంగా స్లాట్ విధానం అమలులోకి తెస్తున్నామని రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా చెప్పారు.

## సీఎం రేవంతును...
# క్షమించని మూగ జీవాలు



సిద్దిపేట ఏప్రిల్ 4(నిఘా న్యూస్): సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజాసంక్షేమం కంటే.. రియల్ ఎస్టేట్ రంగంపైనే అవగాహన ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. హెచ్‌సీయూ భూములను లాక్కోవాలని చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని మూగజీవాలు కూడా క్షమించవు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ ముఖ్య నాయకులతో హరీశ్‌రావు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ సిద్దిపేటకు 25 ఏళ్ల గులాబీ జెండా కీర్తి ఉంది. పార్టీ పెట్టి లక్ష్యం సాధించి, ఆ లక్ష్యంతో అద్భుతమైన అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిపిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ జెండా అని హరీశ్‌రావు పేర్కొన్నారు. నాడు 2001లో సిద్దిపేట కొనాయపల్లి వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం, సిద్దిపేట ప్రజల ఆశీస్సులు తీసుకోని కేసీఆర్ గులాబీ జెండా ఎగరేశారని గుర్తు చేశారు. సిద్దిపేట వాళ్ళు లేని బహిరంగ సభ లేదు. ఎక్కడ సభ అయినా ఎక్కడ ఎన్నికలు అయిన ఆదిలాబాద్ నుండి అలంపూర్ వరకు సిద్దిపేట నాయకులు పని చేశారని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్‌రెడ్డి హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండని ఆగ్రహం వ్యక్తంచేశారు. భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు మూగ జీవాలు కూడా రేవంత్ రెడ్డిని క్షమించవు అన్నారు. రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి చేతులు ఎత్తేసిండన్నారు. ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట నియోజకవర్గం నుండి 20 వేలకు పైన జన సమీకరణ ఉండాలని, పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. సిద్దిపేట కీర్తిని మరోసారి చాటి చెప్పాలన్నారు. విద్యార్థి యువత ఆధ్వర్యంలో వెయ్యి మందితో పాదయాత్ర, 100 ట్రాక్టర్‌లతో ర్యాలీ నిర్వహించాలన్నారు. 27న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి పల్లెలో, పట్టణంలో గులాబీ జెండా ఎగరేయాలి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థి, పౌర సంఘాలతో మంత్రుల కమిటీ భేటీ

మొదటి పేజీ తరువాయి...

భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు. శనివారం నుంచి మంత్రుల కమిటీ జేఏసీలతో సంప్రదింపులు జరుపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నివేదిక కోసం సీఎస్ కసరత్తు మొదలుపెట్టారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధమవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం ఉదయం తీసుకెళ్లారు. దీనిని సుమోటోగా తీసుకుని అత్యవసరంగా విచారించాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వివాదాస్పద స్థలానికి స్వయంగా వెళ్లి.. పరిశీలించి.. మధ్యాహ్నం మూడున్నర గంటల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)ను ఆదేశించింది. అయితే, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, హైకోర్టు విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం.. నివేదిక వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచిద్దామంటూ బదులిచ్చింది. గడువులోపు నివేదిక అందడంతో గురువారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. "కంచ గచ్చిబౌలిలో పనులు జరుగుతున్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో లేదు. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలోనే ఉంది. పిటిషనర్లు గూగుల్ చిత్రాల ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. అది పారిశ్రామిక ప్రాంతం" అని నివేదించారు. ఆయన వాదనలతో విభేదించిన ధర్మాసనం.. అది అటవీ ప్రాంతమా? కాదా? అన్నది కాదని, అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. "హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో తీవ్ర ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంస కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా ఉన్నట్టుంది. రిజిస్ట్రార్ నివేదిక, చిత్రాల ప్రాథమిక పరిశీలన తర్వాత అక్కడ అడవి జంతువులు నివసించేందుకు అనువుగా ఉన్నట్టు అర్థమవుతోంది. అయినా.. అటవీ భూములను గుర్తించడానికి చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటు చేయని పక్షంలో ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని న్యాయస్థానం మార్చి 4వ తేదీనే తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

## పేదలకు అండగా తెలంగాణ ప్రభుత్వం

### 37వ డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ



**వరంగల్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని 37వ డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ అన్నారు. ఈ సందర్భంగా తూర్పు కోట కొత్తగడ్డ వాసి నలివెల రోజా శివల కూతురు అనారోగ్యం వల్ల ఆపరేషన్ చేస్తే అందుకు ప్రభుత్వం నుండి సిఎం రిలీఫ్ ఫండ్ 17,500 రూపాయల చెక్ ను స్థానిక కార్పొరేటర్ స్థానిక కాంగ్రెస్ నాయకులు శుక్రవారం వారి ఇంటికి వెళ్లి చెక్కు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సువర్ణ సురేష్ మాట్లాడుతూ పేదవారికి కూడా కోర్పొరేట్ వైద్యం అందించేందుకు వారి వైద్య ఖర్చులకు అనుగుణంగా ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ్ తో పేదలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బోయిని దూడయ్య నాయకులు బెడదా వీరన్న అర్షం రాంబాబు బంగారి శ్రీనివాస్, రఘు, మధు లతో పాటు శివ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పాకాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా గురుస్వామి

### ఉపాధ్యక్షుడుగా బి.చిన్నరెడ్డప్ప నాయుడు



**చంద్రగిరి, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో పాకాల బార్అండ్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. ఈ ఎన్నికలో సీనియర్ న్యాయవాది జి.గురుస్వామి నాయుడు అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడు బి.చిన్నరెడ్డప్ప నాయుడు, కార్యదర్శి జి.చంద్రమోహన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. పాకాల బార్ అండ్ అసోసియేషన్ ఎన్నికలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్న వారికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురుస్వామి నాయుడు, చిన్న రెడ్డప్ప నాయుడు, చంద్రమోహన్ మాట్లాడుతూ తమను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శిగా ఎన్నుకున్న న్యాయ వాదులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో అసోసియేషన్ అభివృద్ధికి పాటు పడతానన్నారు.

## కోరుకొండ ఏపీవోగా సత్యనారాయణ



**కోరుకొండ, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** కోరుకొండ మండలం ఏపీవో గా జనపల్లి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఉండ్రాజవరం నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు కోరుకొండ ఏ పీ ఓ గా పనిచేసిన భ్రమరాంబ బదిలీపై అనపర్తి వెళ్లారు. అలాగే ఉపాధి హామీ కార్యాలయంలో పనిచేస్తున్న మొత్తం సిబ్బంది బదిలీపై వెళ్లారు.

## పేదలకు ఉచిత న్యాయ సలహాలు

### బలబద్రపురంలో న్యాయ విజ్ఞాన సదస్సు




**బిక్కవోలు, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు న్యాయ వ్యవస్థపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనపర్తి సివిల్ జూనియర్ జడ్జి మజ్జి వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు న్యాయ సలహా దారుడిగా అడ్వకేట్ డోకు బుర్ర రాజుని నియమిస్తున్నట్టు ఆయన ప్రకటించారు. ప్రజలు న్యాయ సలహాలు కోసం సంప్రదించవచ్చని దానికి ఏ విధమైన రుసుము చెల్లించవలసిన అవసరం లేదని ఆయన అన్నారు. అనంతరం బలబద్రపురం కూటమి నాయకులు జడ్జిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు లారీ అసోసియేషన్ అధ్యక్షులు సుబ్బారెడ్డి, చిన్నం వీర రాఘవరెడ్డి సర్పంచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో శ్రీ హనుమాన్ బ్రహ్మోత్సవం



**కోరుట్ల, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా ఉగాది నుండి హనుమాన్ బ్రహ్మోత్సవం వరకు శ్రీ రాముని గుణగణాలను సామాన్య వ్యక్తికి కూడా తెలిసేలా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రామోత్సవం పేరుతో వేలాది ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా కోరుట్లలోని వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించిన రామోత్సవం కార్యక్రమానికి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన మంత్రి గుమ్మల్ల సత్యం ప్రధాన వక్తగా శ్రీ రాముని గుణగణాలతో పాటు ప్రస్తుతం హిందూ సమాజం ఎదుర్కొంటున్న జనాభా అసంతులనం,మతమార్పిడులు,లవ్ జిహాద్ వంటి పలు ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు.ప్రతి ఒక్క హిందువు దైవభక్తితో పాటు ధర్మరక్షణకు సమయం కేటాయించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి గజం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారం, మర్రి భాస్కర్, అరిగెల సత్యనారాయణ, చీలమంతుల చత్రపతి, మంచాల జగన్, చెట్టుపల్లి శంకర్, హరికృష్ణ, అధిక సంఖ్యలో హిందువులు,శ్రీ రాముని భక్తులు పాల్గొన్నారు.

# ఆరేండ్ల లోపు పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తల్లిదండ్రులకు సూచించారు. తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చదువుతోపాటు ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తారని అన్నారు. నూతన సిలబస్ తో, ప్రత్యేక శిక్షణ పొందిన టీచర్లతో అంగన్వాడీల్లో బోధిస్తున్నామని అన్నారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువుతో ఆరోగ్యంగా ఉండేలా అంగన్వాడీల్లో శ్రద్ధ తీసుకుంటారని తెలిపారు. పిల్లలందరిని అంగన్వాడీలకు పంపించాలని సూచించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పర్లపెల్లి గ్రామంలోని మహిళలందరూ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. ఇదివరకే ఈ గ్రామంలో రెండు సార్లు మెడికల్ క్యాంపులు నిర్వహించామని, వచ్చే నెలలో మరో సారి క్యాంపు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉచిత వైద్య పరీక్షలతో పాటు మందులు అందజేసే ఈ క్యాంపును నూరు శాతం మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు కూడా ఇక్కడ ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్ష ద్వారా ప్రమాదకరమైన వ్యాధులను ముందుగా గుర్తించి నివారించవచ్చని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మహిళలు, పిల్లలకు ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాలు, సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని మహిళల్లో రక్తహీనతను నివారించగలుగుతున్నామని అన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, సిడిపిఓ పాల్గొన్నారు.

# చెంచల్ చెరువు పల్లి లో జై బాబు జై సంవిధాన్ యాత్ర

### ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్




**కోహెడ, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా చెంచల్ చెరువుపల్లిలో రాజ్యాంగాన్ని చేతబూని పాదయాత్రలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోహెడ్ మండలం సీసీ పల్లి లో జై బాబు, జై భీమ్, జై సంవిందాన్ ఏఐసీసీ పిలుపు లో భాగంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అన్ని మండలాల్లో తిరిగే ప్రక్రియలో భాగంగా సీసీ పల్లికి రావడం జరిగింది. మనం ప్రజాస్వామ్యం లో స్వేచ్ఛగా, వాక్ స్వాతంత్రంను ప్రజాస్వామిక హక్కులో రాజ్యాంగం ఉంది కాబట్టే స్వేచ్ఛగా బతుకుతున్నాం. స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మా గాంధీ పేద ప్రజలకు అండగా ఉండే రాజ్యాంగం రాసిన అంబేద్కర్ మార్చేసి ప్రజాస్వామ్యం లేదు. నియంతృత్వంగా గత 10 సంవత్సరాలుగా బీజేపీ పాలిస్తుంది. స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్ మనకు ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమం లో పాల్గొనే అవకాశం లేదు. రాజ్యాంగాన్ని రచించిన నాడు దానిని ఇన్ని సంవత్సరాలు గా అనేక విధాలుగా అనుభవిస్తున్నాం. రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడినప్పుడు దేశంలోని ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత రాజ్యాంగ పోరాటంలో భాగస్వామ్యం అయ్యే అవకాశం మళ్ళీ వచ్చింది. ప్రతి వ్యక్తి రాజ్యాంగ పరిరక్షణకు ముందుకు రావాలి. గ్రామాల్లో నాయకత్వం కదలాలి మండల స్థాయి నాయకత్వానికి స్వాగతం పలికి కార్యక్రమంలో పాల్గొనాలని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

# అంబేద్కర్ ను అవమానిస్తే ఊరుకునేది లేదు

### జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ లో కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను, మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ, దాని అనుబంధ సంస్థల దాడులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తూ కాంగ్రెస్ కేంద్ర పెద్దలు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి పిలుపు ఇచ్చింది. ఏఐసీసీ, టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశానుసారం ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ లో గురువారం రాత్రి ఈ కార్యక్రమం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ కో- ఆర్డినేటర్ శోభారాణి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. అంబేద్కర్ ను, అంబేద్కర్ రాసిన మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ, దాని అనుబంధ సంస్థల దాడులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేద్కర్‌ను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి, చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, టీపీసీసీ ప్రతినిధి తోఫిక్, అంజి రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేందర్, సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, కృష్ణా రెడ్డి, మురళి గౌడ్, లింగంపల్లి రామకృష్ణ, హెచ్ ఆర్ మోహన్, బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి, బజాజ్ జగన్నాథ గౌడ్, ఆకిటి ఆగంరెడ్డి, కొంపల్లి బాలరాజు, ప్రకాష్ రెడ్డి, గణేష్ నాయక్, కంది శ్రావణ్ రెడ్డి, ఉప్పల ఆకారం అరుణ్ పటేల్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వర్, డివిజన్ అధ్యక్షులు, రఫీక్, కాసెట్టి ప్రసాద్, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, అంజయ్య, కప్పర సాయికిరణ్ గౌడ్, బండారి శ్రీకాంత్ గౌడ్, రాజేష్ ముదిరాజ్, జి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడేండ్లయినా పూర్తికాని.. ఉప్పల్-నారపల్లి ఫ్లై ఓవర్ పనులు







- అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ
- త్వరగా పూర్తి చేయాలని ఉప్పల్ ఎమ్మార్వోకు వినతి పత్రం

**ఉప్పల్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ (ఫ్లైఓవర్) నత్తనడకన నడుస్తున్న నిర్మాణ పనులకు వ్యతిరేకంగా శుక్రవారం ఉప్పల్ అఖిలపక్షం ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా అఖిలపక్ష నాయకులు, వర్తక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఉప్పల్ లక్ష్మారెడ్డి కాలనీ నుండి ఉప్పల్ తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. సమస్యను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కారం చూపాలని రెవిన్యూ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ ఎలివేటెడ్ కారిడార్ పనులు ప్రారంభమై ఏడు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు పూర్తి చేయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. నారపల్లి నుంచి ఉప్పల్ రింగ్ రోడ్ వరకు వచ్చే వాహనదారులు ప్రజలు అనునిత్యం ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి, మేకల శివారెడ్డి, మేకల హనుమంత్ రెడ్డి, కంది కంటి అశోక్ కుమార్ గౌడ్, బజారు జగన్నాథ్ గౌడ్, గోనె అర్జున్ రెడ్డి, సల్ల రాజిరెడ్డి, సల్ల వీరారెడ్డి, అరటికాయల భాస్కర్ ముదిరాజ్, నేర్ధం భాస్కర్ గౌడ్, జెల్లి మోహన్, మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్ బోమ్మగొని దాస్ గౌడ్, జి/శ్రీనివాస్ శర్మ, మహంకాళి నరసింహ ముదిరాజ్, బిక్కుమల్ల రమేష్ గుప్తా, బిక్కుమల్ల సుధాకర్ గుప్తా, నాగరి వెంకటయ్య, మేకల భాస్కర్ రెడ్డి, మేకల సంతోష్ రెడ్డి, గిరి రామకృష్ణ, శ్రీనాథ్ రెడ్డి, అంజిరెడ్డి, లింగారెడ్డి, సుధాకర్ రెడ్డి, జీవన్ రెడ్డి, కల్లూరు వేణు, రామయ్య, పూడూరి జితేందర్ రెడ్డి, అన్య బాలకృష్ణ, చింతల నరసింహారెడ్డి, వేముల సంతోష్ రెడ్డి, బింగి భరత్ గౌడ్, వంశీకృష్ణ ముదిరాజ్, పంగా మహేందర్ రెడ్డి, బూత్కూరి సాయి, పంగా రాజేశ్వర్ రెడ్డి, తిక్క ప్రకాష్, మంచి కంటి రాజ వర్ధన్ గుప్తా, సుక్క కిరణ్ కుమార్, కాయ హనుమంతు, గజ్జల సత్యరాజ్ గౌడ్, ఏసూరి యాదగిరి, రంగ భాస్కర్ గౌడ్ నవీన్ గౌడ్ జహంగీర్ ఉపేందర్, నరేంద్ర చౌదరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి 20 లక్షలతో రోడ్డు పనులకు భూమి పూజ

### శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



**బిక్కవోలుం, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం లో స్థానిక శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సుమారు కోటి 20 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగాపురంలో 38.82 లక్షల రూపాయలతో 10 సీసీ రోడ్లు, 21 లక్షల రూపాయలతో రెండు సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని అదేవిధంగా రంగాపురం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మూడు లక్షల 20 వేల రూపాయలతో గ్రామంలో ఏర్పాటు చేసిన 21 సీసీ కెమెరాలను ప్రారంభించిన అనంతరం ఇల్లపల్లి పాకలులో 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆర్ఎస్ పేటలో ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, ఉల్లపల్లిలో 30 లక్షల రూపాయలతో మూడు సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపనలు చెయ్యడం జరిగిందని గతం ప్రభుత్వ పాలనతో అభివృద్ధి అడుగంటుకు పోయిందని కూటమి ప్రభుత్వం రాగానే అభివృద్ధి దిశగా వెళుతున్నామని ఆయన అన్నారు.



రాజానగరం మండలంలోని చక్రద్వారబంధం గ్రామంలో ఘనంగా జరిగిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి. అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు.అనంతరం ఆలయ కమిటీ బత్తుల వెంకటలక్ష్మిని దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

*-కోరుకొండ, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):*

## ఇందిరా నగర్ లో అభివృద్ధి పనులకు భూమి పూజ



**రామంతపూర్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** సత్య నారాయణ స్వామి దేవాలయం నుండి బద్ది పోచమ్మ టెంపుల్ వరకు వయా ఇంద్రానగర్ జెండా వరకు రూ.85 లక్షలతో నిర్మించే సిసి రోడ్డు పనులకు శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారీ లక్ష్మారెడ్డి, రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం శాశక్తులకు కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పది డివిజన్లకు అవసరమైన నిధులు తీసుకువస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. అనంతరం కార్పొరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు అవసరమైన కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బండారు వెంకట్రావు, ముత్తినేని జగదీష్, రేవు నరసింహ కురుమ, సంకూరి కుమారస్వామి, నాగేష్ గుప్తా, బిఆర్ఎస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, సర్వ బాబు యాదవ్, సూరం శంకర్, జహంగీర్, బోసాని పవన్ కుమార్ డివిజన్ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి



**తూప్రాన్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహ తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని 50 పడకల ఆసుపత్రిలో ఉచిత దయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం 50 పడకల ఆసుపత్రిలో డాక్టర్లు చేస్తున్న వైద్యాన్ని పరిశీలించారు, ముఖ్యంగా పేషంట్ల వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితులను మందులు సక్రమంగా అందిస్తున్నారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియాతో మాట్లాడుతూ స్కానింగ్ తో కూడిన ట్రామ సెంటర్ కు ఐదు కోట్లు మంజూరు కోసం ప్రతిపాదించారు. జాతీయ రహదారులకు అనుకూలంగా ప్రభుత్వ ధవఖానాలకు రోడ్లను నిర్మిస్తామని తెలిపారు. అనంతరం టోల్ ప్లాజా వద్ద ఉన్న గురుకుల పాఠశాలను సందర్శించి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను సందర్శించి ఉపాధ్యాయులు మెరుగైన విద్యను అందిస్తున్నారా, హాస్టల్లో వసతులు సరిగా ఉన్నాయా, అన్ని సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ధనుసరి శ్రీరాం, సుహాసిని, సిద్దిపేట కాంగ్రెస్ ఇన్చార్జి తీగల హరికృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్,జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఆర్డీవో జయచంద్ర రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పల్లర్ల రవీంద్ర గుప్తా, నారాయణ గుప్తా, మామిళ్ళ కృష్ణ, మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## రైతులకు అందుబాటులో నవధాన్యాల విత్తనాలు



**గోకవరం, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి యూనిట్ టీమ్ ఆధ్వర్యంలో యూనిట్ గ్రామాలకు చెందిన రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నవధాన్యాలు ప్యాకింగ్ చేసి కిట్లులను రైతులకు పంపిణీ చేసే కార్యక్రమం శుక్రవారం వీర్లంకపల్లి సమీపంలో గల రామకృష్ణ గార్డెన్ లో రైతులకు నవ ధాన్యాలు కిట్లు అందుబాటులో ఉంచారు, అంతేకాకుండా గోకవరం మండలం ప్రకృతి వ్యవసాయ మోడల్ మండలంలో ఐదు యూనిట్లుగా ఎంపిక చేసి మండలంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో రైతులకు అందుబాటులో ఉంటూ సేంద్రియ వ్యవసాయానికి సలహాలు సూచనలతో పనిచేస్తూ మండలంలో ఐదు యూనిట్లలో 11 గ్రామపంచాయతీలలో నవధాన్యాలు కిట్లు రైతులకు అందిస్తున్నట్టు తెలిపారు. రైతు సేవ కేంద్రాలలో నవధాన్యలు కిట్టులు రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వి హెచ్ ఏ లు టి యల్ బసవన్నగౌడ్, ఎం టీ ఎల్.దేవి, డి ఎం ఎం టి సోమేశ్వరీ, ఎల్ 2 లక్ష్మి, ఐ సి ఆర్ పి లు, రైతులు పాల్గొన్నారు.



ఆకాల వర్షానికి అంబర్ పేట డివిజన్ లోని కచ్చామోరి నాలాలలో చెత్తాచెదారం భారీగా చేరింది. ఈ విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, సంబంధిత సిబ్బంది అధికారులతో కలిసి శుక్రవారం నాలాలను పరిశీలించారు. నాలాలలో పేరుకు పోయిన చెత్తా చెదారాన్నీ సిబ్బందితో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాలా పరిసర ప్రాంత ప్రజలు చెత్తాచెదారాన్ని పాడైపోయిన దుప్పట్లని నాలాలో వేయవద్దని, అలా వేయడం వల్ల లోతట్టు ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీగంద్, బిఆర్ఎస్ నాయకులు సందాని, సంతోష్ చారి,స్థానిక బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):*

## బార్ అసోసియేషన్ కార్యదర్శిగా బందయ్య



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఉప్పరపల్లిలో గల మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ న్యాయ స్థానం అడ్వకేట్ బార్ అసోసియేషన్ కు జరిగిన అంతర్గత ఎన్నికలలో ముఖ్య కార్యదర్శిగా ఎన్నుకోబడిన జీ.బందయ్య శుక్రవారం తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా శాలువతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన మణికొండ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్,సయ్యద్ రఫీక్, ఎర్రోళ్ల కుమార్,హరిబాబు, వినోద్ కుమార్.

## పన్నుల వసూళ్లలో జిల్లాలో తొలి స్థానం

### మున్సిపల్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన కమిషనర్ వాణిరెడ్డి



**మహేశ్వరం, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లాలోనే అత్యధిక ఇంటి పన్నులు వసూలు చేసి మొదటి స్థానంలో నిలవడం దాని కారణం ప్రజలు సహకరించడం, మున్సిపల్ సిబ్బంది కష్టంతో సాధ్యమైందని కమిషనర్ వాణిరెడ్డి అన్నారు. ఇంటి పన్నుల వసూల్లో తెలంగాణ రాష్ట్రంలోనే 11వ స్థానంలో, రంగారెడ్డి జిల్లాలో మొదటి స్థానంలో తుక్కుగూడ మున్సిపాలిటీ నిలవడంతో సిడిఎంఎ శ్రీదేవి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇలానే మున్సిపల్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. ఆర్థిక సంవత్సరం 2025-2026 కు సంభందించి ఇంటి పన్నులు ఏప్రిల్ 30 లోపు చెల్లించే వారికి 5 శాతం (తగ్గింపు) వర్తిస్తుందని, మున్సిపాలిటీ ప్రజలు సద్వినియోగం చేసుకొని ఇంటి పన్నులు చెల్లించాలని కమీషనర్ కోరారు.

## వర్తక సంఘం సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు



**ఇల్లందు, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** ఇల్లందు ఎస్డిపిఓ ఆఫీస్ నందు వ్యాపార సంఘం వారు కూరగాయల మార్కెట్ వారి సహకారంతో 32 సిసి కెమెరాలను జగదంబ సెంటర్ నుండి చెరువు కట్ట వరకు, రైల్వే ట్రాక్ వరకు ఇన్ స్టాల్ చేసి వాటిని ఎస్డిపిఓ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్డి పిఓ, సిఐ, ఎస్సైలు వ్యాపారాల సంఘం మరియు మార్కెట్ కమిటీ వారు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మహాసభను విజయవంతం చేద్దాం

### ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మీ



**ములుగు, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు (లక్ష్మణ్ బాబు), ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్ లో నిర్వహించనున్న రజితోత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లాలోని అన్ని మండల అధ్యక్ష కార్యదర్శులతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మురారి గ్రామంలో పల్లె పండుగ



### సిమెంట్ రోడ్డు సిసి డ్రైన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

**గండేపల్లి, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** గండేపల్లి మండలం మురారి గ్రామంలో కూటమి ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో మురారి గ్రామ ఉప సర్పంచ్ జాస్తి వసంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై కోటి యాభై లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు సిసి డ్రైన్లు ప్రారంభించారు. ముందుగా ఎన్టీఆర్, కందుల కొండయ్య దొర విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం తమ స్కూల్ కి రోడ్లు వేయించినందుకు ఎమ్మెల్యే నెహ్రూకు స్కూల్ విద్యార్థిని విద్యార్థులు థాంక్యూ ఎమ్మెల్యే అనే ప్ల కార్డులతో ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ అధికారులందరినీ ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం ఏర్పడిన పది నెలల కాలంలోనే 25 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో మొదటి విడతగా మిగిలి ఉన్న సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందని అదేవిధంగా నియోజకవర్గం లోని బీటీ రోడ్లు కూడా నిర్మాణం జరుగుతున్నాయని రెండో సంవత్సరంలో సిమెంట్ డ్రైన్లు నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం గండేపల్లి, మల్లేపల్లి గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, కుంచె రాజా, కందుల చిట్టిబాబు, అడబాల భాస్కరరావు, జాస్తి వసంత్, సుంకవిల్లిరాజు, బొల్లం రెడ్డి రామకృష్ణ, సుంకవిల్లి రమేష్, వెంపాటి రాజు, ఇప్పర్ల సురేష్, కురుకూరి చౌదరి,పంచాయతీరాజ్ డిఇ ఉమా శంకర్, జే ఇనారాయణమూర్తి, మండల అభివృద్ధి అధికారి నాతి బుజ్జి, ఎమ్మార్వో, ఎస్సై శివ నాగబాబు, అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.


# వ్యవసాయంతో పాటు నైతిక విలువలను నేర్పించాలి

### అసోసియేట్ డీన్ డాక్టర్.శ్రీనివాస్



**కోరుకొండ, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** విద్యార్థులకు వ్యవసాయ విద్యతోపాటు సామాజిక బాధ్యత కూడా అవసరమని అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో గల వ్యవసాయ కళాశాల, రాజమహేంద్రవరం విద్యార్థులు ఆర్ ఎ డబ్ల్యూ ఈ పి ప్రోగ్రామ్ లో భాగంగా వారం రోజుల పాటు నిర్వహించే జాతీయ సేవా పథకం ప్రత్యేక కార్యక్రమం కోరుకొండ మండలం, శ్రీరంగ పట్నం గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డా.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు వ్యవసాయ విద్యతో పాటు సామాజిక బాధ్యత కూడా అవసరం అని తెలియజేశారు. జాతీయ సేవా పథకం ముఖ్య ఉద్దేశం విద్యార్థులతో పాటు గ్రామస్తులకు కూడా తెలిపారు. వారం రోజులు తేదీల వారీగా ఏయే కార్యక్రమాలు నిర్వహిస్తారో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డా. శ్రీనివాస్ గ్రామస్తులకు తెలిపారు. తదుపరి గ్రామ పెద్దలు మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామంలో ఉన్న ఈ వారం రోజులు ఎటువంటి వసతులు కావాలన్న సంప్రదించాలని విద్యార్థులకు చెప్పారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు సమిష్టిగా జరుపుకుని గ్రామంలో మార్పు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. గ్రామస్థుల సహకారం కూడా ఈ వారం రోజులు ఉంటుందని తెలిపారు. కళాశాల ప్రొఫెసర్ డా.దక్షిణ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులలో సేవాభావం పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అందుకు గ్రామస్థులు కూడా సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. అనంతరం గ్రామంలో వనమహోత్సవ వేడుక జరిపారు. ముందుగా సచివాలయం పరిసరాల్లో, ఉన్నత పాఠశాల పరిసరాల్లో, రైతు సేవా కేంద్రం పరిసరాల్లో మొక్కలు నాటారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యవసాయ విద్యలో ప్రవేశం కోసం అవగాహన కల్పించి, భవిష్యత్తులో వ్యవసాయ విద్య ఆవశ్యకతతో పాటు, విద్యానంతరం ఉపాధి అవకాశాలు గురించి కళాశాల అసోసియేట్ డీన్ వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్‌డీన్,సర్పంచ్, వ్యవసాయ అధికారులు, పంచాయతీ సెక్రటరీ, గ్రామ పెద్దలు, విద్యార్థులు రైతులు హాజరయ్యి విజయవంతం చేశారు.


# రేపటి సీతారాముల కళ్యాణ ఉత్సవానికి భారీ ఏర్పాట్లు



**ఉప్పల్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** ఉప్పల్ సౌత్ స్వరూప నగర్ శ్రీ లక్ష్మీ గణపతి నాగదేవత ఆలయంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం ఈ నెల 6వ తేదీ ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు సకల ఏర్పాట్లు చేసినట్లు శ్రీ లక్ష్మీ గణపతి నాగదేవత ఆలయ ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం పూజా కార్యక్రమం ప్రారంభమవుతుందని, కళ్యాణంలో భాగంగా గణపతి పూజ, అభిషేకము, స్వామివార్ల అలంకరణ తదుపరి కళ్యాణ మహోత్సవ క్రతువు ప్రారంభించ బడుతుందని వివరించారు. పూజా కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ అయినవోలు మల్లికార్జున్ శాస్త్రి ఆధ్వర్యంలో కళ్యాణం జరగనుంది. భక్తులందరూ కాలనీ వాసులందరూ ప్రతి ఒక్కరూ కళ్యాణంలో పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులు పొందగలరని లోక కళ్యాణం గూర్చి చేసే కళ్యాణం అనంతరం ప్రసాద వితరణ ఉంటుందని వివరించారు. సాయంత్రం పురవీధులలో స్వామి వారి ఊరేగింపు ఐదు గంటలకు ప్రారంభం అవుతుందని ఊరేగింపులో కాలనీ పెద్దలు, భక్తులు, సేవకులు అధిక సంఖ్యలో పాల్గొవాలని సౌత్ స్వరూప్ నగర్ పెద్దలు, ఆలయ ధర్మకర్తలు నామా విశ్వనాథం, కృష్ణయ్య, బండ్ల కృష్ణ, శివప్రసాద్, మహేష్ కుమార్,, శ్రవణ్ కుమార్ గౌడ్, భరత్, శంకర్, అనిల్, నామా కార్తీక్, ఐలేష్, గురుమూర్తి, పంజాల వెంకటయ్య ఉమా, వరుణ్ కుమార్, రాళ్ళపల్లి శివ, నామా కార్తీక్, అనిత, తదితరు స్వామివారి కళ్యాణాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నాంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో.. మోకాళ్ళ మార్పిడికి మెరుగైన చికిత్స

### కీళ్ల, ఎముకల వైద్య నిపుణులు డా.శ్రీకాంత్



**నాంపల్లి, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** నగరంలోని నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్ధిఖా ఆధ్వర్యంలో కీళ్ల, ఎముకల అనారోగ్య సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి సందర్శించిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని కీళ్ల, ఎముకల వైద్య విభాగపు అధికారి డాక్టర్ శ్రీకాంత్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీళ్ల, ఎముకల నొప్పులతో, నడుము నొప్పులతో భుజాల నొప్పులతో, ఎముకలు విరిగిన వారికి, ఎముకలు వంకర అయి ఆరోగ్య కేంద్రానికి సందర్శించిన ప్రజలకు తనతోపాటు కీళ్ల, ఎముకల వైద్యనిపుణులు డాక్టర్ మాజ్, డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీంతోపాటు ప్రధానంగా మోకీలు మార్పిడి, మొత్తం మోకాలి మార్పిడి చేసి అరుదైన ఘనత సాధించడం జరుగుతుందని వివరించారు. ప్రైవేట్ ఆస్పత్రులలో మోకీలు మార్పిడి చేస్తే రూపాయలు 3 లక్షల వరకు రుసుము తీసుకుంటారని స్పష్టం చేశారు. కావున మోకాళ్ళ మార్పిడి బాధితులు నాంపల్లి ప్రాంతీయ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థిక నష్టం కాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఫిజియోథెరపిస్ట్ వాజిత్ ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్నారని వెల్లడించారు. కీళ్ల, ఎముకల అనారోగ్యంతో ఓపి వైద్య భాగంలో రోజుకు 50 నుండి 60 మంది వరకు ప్రజలు వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. నెలలో 5 నుంచి 8 మందికి (మేజర్) ప్రధానమైన శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. చిన్నపాటి (మైనర్) శస్త్ర చికిత్సలు 100 మందికి చేయడం జరుగుతుందని అన్నారు. కట్లు వేయడం, పిండి కట్టు కట్టడం (పి.ఓ.పి) ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, కీళ్ల, ఎముకల మధ్య ఏర్పడ్డ గడ్డలు తొలగించడం, జరుగుతుందని వివరించారు. ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించడానికి సి- ఆర్మ్ యంత్రం అవసరం నిమిత్తం వైద్యశాఖ ఉన్నతాధికారులకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్ధిఖా లిఖితపూర్వకంగా కోరడం జరిగిందని తెలిపారు. నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను అనుసరించి జిల్లా కలెక్టర్ ఒక సమావేశంలో ప్రశంసించిన విషయం గుర్తు చేశారు. ఆరోగ్య నియమావళి పాటించి కీళ్ల, ఎముకల అనారోగ్య బారిన పడకుండా అందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# రేషన్ షాపుల్లో ప్రధాని ఫోటో ఉండాలి

### బిజెపి మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు పసునూరి



**బాలాపూర్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ లబ్ధిదారులకు ఇస్తున్న ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వం లబ్ధిదారులకు ఐదు కిలోలు ఇస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం కిలో మాత్రమే ఇస్తుందని బిజెపి మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి అన్నారు. బీజేపీ నాయకులతో కలిసి వారు పలు రేషన్ షాపులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యానికి కేంద్రం 40 రూపాయలు చెల్లిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10 రూపాయలు మాత్రమే చెల్లించి తామే చెల్లిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుందని విమర్శించారు. ప్రధానమంత్రి ఫోటో పెట్టాలని డిమాండ్ చేస్తూ కార్పొరేషన్ లోని పలు రేషన్ షాపుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోను అతికించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని, ముందుగా అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చి, 6 గ్యారంటీల పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, డి కిషోర్, ధ్యాసానీ తిరుపతిరెడ్డి, దినేష్ సాదు వేణుగోపాల్ రెడ్డి, కోట్ల గోపాల్ ఆకుల రాజు, అంజిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, పాండురంగారెడ్డి, శ్రీనివాస్ గుప్తా, అనిల్, శ్రీనివాస్, జయపాల్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అడుగంటుతున్న భూ జలాలు

### సీతారామ ప్రాజెక్టు జలాలు వచ్చేలా చూడండి
### సన్న బియ్యంతో పాటు నిత్యావసరాలు అందించండి
### ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఇల్లందు, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సన్న బియ్యం పంపిణీ గురించి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ లో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, సన్న బియ్యంతో పాటు కొన్ని నిత్యావసర వస్తువులను పంపిణీ చేయాలని కోరారు. అలానే గత ప్రభుత్వంలో ఇల్లందు నియోజకవర్గంలో సీతారామ ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేశారని తెలిపారు.చెరువులలో నీళ్లు అడుగంటుతున్నాయని ఈ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం కావున సీతారామ జలాలు ఈ ప్రాంతానికి వచ్చేలా చూడాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు.

## రైలు ఢీ కొని వైద్యురాలి దుర్మరణం



**కాచిగూడ, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** పట్టాలు దాటుతున్న యువ వైద్యురాలిని రైలు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందిన విషాద సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పాతబస్తీ చంచల్ గూడా ప్రాంతానికి చెందిన షేక్ మహమ్మద్ అలీ కుమార్తె డాక్టర్ ఆలీషా(25) నింబోలి అడ్డా మౌలానా ఆజాద్ నగర్ లోని బస్తీ దావఖానాలో మెడికల్ ఆఫీసర్ గా పని చేస్తుంది. శుక్రవారం ఉదయం అలీషా యధావిధిగా నింబోలి అడ్డాకు వచ్చేందుకుగాను ఎంఎంటి ఎస్ రైలు కోసం మలక్ పేట్ రైల్వే స్టేషన్ కు వచ్చింది. మరో ప్లాట్ ఫామ్ పై ఉన్న ఎంఎంటిఎస్ రైలు ఎక్కేందుకుగాను అలీషా పట్టాలు దాటుతుండగా, అదే సమయంలో వేగంగా వచ్చిన కర్ణాటక సంపర్క్ క్రాంతి ఎక్స్ ప్రెస్ రైలు ఆమెను బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో అలీషా తీవ్రంగా గాయపడి శరీర భాగాలు ముక్కలు ముక్కలుగా పడ్డాయి. ఈ మేరకు సమాచారం అందుకున్న కాచిగూడ రైల్వే పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. డాక్టర్ అలీషా మృతితో బస్తీ దవఖానా వైద్యులు, సిబ్బంది విషాదంలో మునిగిపోయారు.

## రామయ్య పల్లెలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ట

### హాజరైన సహకార సంఘాల చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి



**ధర్మపురి, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** ధర్మారం మండలం రామయ్యపల్లి గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ హనుమాన్ ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపనవ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సహకార సంఘాల చైర్మన్ ల పెద్దపల్లి జిల్లా ఫోరం అధ్యక్షుడు ముత్యాల బలరాం రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మిట్ట తిరుపతి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ గూడూరు లక్ష్మణ్, మూలమల్లేశం గౌడ్, మూల బాలయ్య గౌడ్,కొమ్మ మహేష్,మార్క ప్రవీణ్, ఉయ్యాల శ్రీనివాస్,బత్తినీ సతీష్,మార్క్ స్వామి, కొండపర్తి వినోద్,ఉయ్యాల సంజీవ్, భక్తులు పాల్గొన్నారు.

## దేవతలగుట్ట శోభయాత్రకు బందోబస్తు కల్పించండి

### దేవతలగుట్ట పరిరక్షణ సమితి అధ్యక్షులు మంత్రి మహేష్



**బాలాపూర్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** శ్రీ రామనవమి పండుగ సందర్భంగా బాలాపూర్ మండలం దేవతలగుట్ట స్వయంభూ హనుమాన్ ఆలయం వరకు కొనసాగే శోభాయాత్రకు తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని మహేశ్వరం డివిజన్ అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మీకాంత్ రెడ్డికి దేవతలగుట్ట పరిరక్షణ సమితి అధ్యక్షులు మంత్రి మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 6న శ్రీరామ నవమి పండుగ సందర్భంగా దేవతలగుట్ట పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మన్సూరాబాద్ నుండి ఉదయం 10గంటలకు మొదలై దేవతలగుట్ట వరకు శోభాయాత్ర ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరకంటి వినోద్ కుమార్, ఇల్లందుల సాయి సంతోష్, మేల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఎమ్మెల్యే లక్ష్మణ్



**ధర్మపురి, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** నియోజకవర్గం లోని ధర్మారం మండలం తహసిల్దార్ కార్యాలయంలో పెద్దపెల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బొద్దుల గంగయ్యతో కలిసి ప్రభుత్వ విప్,ధర్మపురి శాసనసభ్యులు అడ్లురి లక్ష్మణ్ కుమార్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. వారి వెంట తహసిల్దార్ ఎండి వకీల్, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## బషీరాబాద్ లో ఘనంగా శ్రీ రామనవమి ఏర్పాట్లు

### ఆలయ కమిటీ చైర్మన్ ఎం.రోహిత్ మహారాజ్



**తాండూరు, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో హనుమాన్ మందిరం శాశ్వత ధర్మకర్త ఎం.నారాయణ మహారాజ్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ ఎం.రోహిత్ మహారాజ్ వెల్లడించారు. శ్రీరామనవమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. శ్రీరామనవమి వేడుకలలో ప్రజలందరూ పాల్గొనాలని ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6వ తేదీన ఆదివారం ఉదయం 8 గంటల 30 నిమిషాలకు శ్రీరాముని ఊరేగింపు స్టేషన్ హనుమాన్ దేవాలయం నుండి బయలుదేరునని తెలిపారు. అదేవిధంగా సీతాదేవి ఊరేగింపు కృష్ణ మందిర్ నుండి తొమ్మిది గంటల 30 నిమిషాలకు బయలుదేరునని వెల్లడించారు. మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు సీతారాముల కళ్యాణం వేడుకలు హనుమాన్ మందిరంలో ఘనంగా జరుపబడును అని వివరించారు. శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం పూజారి జయ రామాచారి శాస్త్రోక్తంగా నిర్వహిస్తారని తెలిపారు.

## ఇందర్ చేడ్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ

### కాంగ్రెస్ పార్టీ నాయకులు శాణప్ప



**తాండూరు, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ దుకాణం ద్వారా పంపిణీ చేసిన సన్న బియాన్ని బషీరాబాద్ మండల పరిధిలోని ఇందర్ చేడ్ గ్రామంలోని రేషన్ దుకాణంలో రేషన్ కార్డుదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శాణప్ప సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, భీమప్ప, గోవింద్, గ్రామ డీలర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెథడిస్ట్ చర్చిలో రేపు ఉచిత వైద్య శిబిరం



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** ప్రజల సౌకర్యర్థం రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ లోని మేతడిస్ట్ చర్చి ఆవరణలో ఉచిత మేఘా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు.ఏప్రిల్ 6 న ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ వైద్య శిభిరం కొనసాగుతుందన్నారు. క్లోవ్ డెంటల్, మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి, మెట్రో పొలీస్ పాథాలజీ స్పెషలిస్ట్, వైద్య నిపుణులతో ఈ వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు.సాధారణ పరీక్షలు దంత,ఈసీజీ, ముక్కు,చెవి,కంటి,షుగర్,బీపీ, కండరాలు, ఎముకలు, వెన్నుపూస, తదితర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.కావున సదా అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలు నిర్వహించు కోవాలని కోరారు.

## తై బజార్ వేలాన్ని నిలిపివేయండి

### ది సిటీజన్స్ కౌన్సిల్ సభ్యులు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** మణికొండలో ఈనెల 11న నిర్వహించబోయే తై బజార్ వేలాన్ని తక్షణమే నిలిపివేయాలని మణికొండ,ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ ను కలిసి కోరారు. తై బజార్ వేలం వేయడంలో అవకతవకలు జరిగినట్టు వారు పలు అనుమానాలను వ్యక్తం చేశారు. తై బజార్ లో సామాన్య ప్రజలకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉండాలి కానీ,వారిని పీడించే విధంగా నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. తాయ్ బజార్ వేలం వేయడాన్ని వారు అభ్యంతరం వ్యక్తం చేశారు.ది సిటీజన్స్ కౌన్సిల్ సభ్యులు శ్రీధర్,అందే లక్ష్మణ్ రావు,దిలీప్ కక్కడ్,ఆరిఫ్ తదితరులు కమిషనర్ ను కలసిన వారిలో ఉన్నారు.

# సెలవు దినాల్లోనూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు

### మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికగుప్తా



**శామీర్ పేట, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చేందాలనే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించడమైనదని, సెలవు దినాలలో కూడా ప్రజాపాలన కేంద్రాలు పనిచేస్తాయని, ఆఫ్ లైన్ ద్వారా కూడా ధరఖాస్తు చేసుకోవచ్చని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికగుప్తా తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కమీషనర్లతో జరిగిన టెలికాన్ఫరెన్సులో అదనపు కలెక్టరు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఎక్కువ మంది నిరుద్యోగులు ఉపయోగించుకోవాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఈ నెల 14 వరకు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు. ప్రజాపాలన కేంద్రాల వద్ద అన్ లైన్ లోనే కాకుండా ఆఫ్ లైన్ లో కూడా ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సెలవు దినాలలో కూడా ఈ కేంద్రాలు పని చేస్తాయని ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి ఎక్కువ సంఖ్యలో దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఆఫ్ లైన్ లో స్వీకరించిన ధరఖాస్తులను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసి జాగ్రత్తగా భద్రపరచాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టరు ఆదేశించారు. కొన్ని మున్సిపాలిటీలలో మైనారిటీ ధరఖాస్తులు ఏమి రానందున, మైనారిటీ వర్గాలలో ఎక్కువ మందికి ఈ పథకం ద్వారా లబ్దిచేకూరాలని మైనార్టీ వర్గ ప్రజలకు అవగాహన కల్పించేందుకు గాను మతపెద్దలతో మసీదులలో, చర్చిలలోఈ పథకం గురించి ప్రచారం చేయాలని సూచించారు. మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయ స్థాయిలలో ప్రచారం చేసి అధిక సంఖ్యలో ధరఖాస్తులు చేసుకునేల చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. 25 శాతం సింగిల్ ఉమెన్, వితంతు లకు, 5 శాతం దివ్యాంగులకు కూడాఈ పథకంలో కల్పించవలసి ఉన్నందున వారు కూడా ధరఖాస్తు చేసుకునేలా సంబంధిత అధికారులు చర్య తీసుకోవాలని అదనపు కలెక్టరు ఆదేశించారు.

# పేదలకు సన్న బియ్యం అందించడమే లక్ష్యం

### వరంగల్ పశ్చిమ శాసనన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ శాసనన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హన్మకొండ 29 వ డివిజన్ లో నగర మేయర్ తో కలిసి లో సన్న బియ్యాన్ని లబ్దిదారులకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలు తినే విధంగా సన్న బియ్యం కార్యక్రమం అందుబాటులోకి తెచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణిని లాంచనంగా ప్రారంభించారు. శుక్రవారం రామన్నపేటలో ప్రారంభించడం జరిగిందని అన్నారు. దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డ్ దారులకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందని అన్నారు. అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకం కాంగ్రెస్ పరభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జనరల్ సెక్రెటరీ యూత్ కాంగ్రెస్ గోవింద్ స్వేత, డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ మాజీ కార్పొరేటర్ బుద్ధ జగన్ తదితరులు పాల్గొన్నారు.


# సన్న బియ్యం పంపిణీ చేసిన కలెక్టర్, విప్ అడ్లూరి



**ధర్మపురి, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ధర్మారం మండలంలోని కటికెనపెల్లి, మేదారం రేషన్ దుకాణాల్లో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు అధికారులతో కలిసి సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలకుల అరాచక పరిపాలనకు చరమ గీతం పడే విధంగా రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని,రాష్ట్ర ప్రజల ఆశాలు ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనను కొనసాగిస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రజానీకం సన్న బియ్యం తినాలన్న సంకల్పంతో ఒక్కో రేషన్ కార్డు పైన ఎంత మంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యాన్ని అందించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వనికి ధన్యవాదాలు తెలిపారు. ధర్మారం మండలం పర్యటనలో కూడా సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు మేదారం గ్రామంలో ఏర్పాటు చేయాలని చెప్పారు. మేడారం గ్రామ అభివృద్ధికి నా శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రూప్లనాయక్, పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,తహసిల్దార్ ఎండి వకీల్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ కొత్త నరసింహులు, కాడే సూర్యనారాయణ, దేవి జనార్ధన్, ఎదుల్ల. అంజయ్య, అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిలక్ నగర్ లో బురిడిబాబా

- దోషం పోగొడు తానని మహిళను మోసగించి నగదు, బంగారంతో పరారు
- కాచిగూడ పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు



**కాచిగూడ, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** దోషం పోగొడతానని మహిళను ఓ బురిడీ బాబా నమ్మించి మోసం చేసి ఆమె ఇంట్లో ఉన్న నగదు, బంగారం తీసుకొని పరారైన సంఘటన కాచిగూడ పోలీసేస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తిలక్ నగర్ ప్రాంతానికి చెందిన గీతవైద్య అనే మహిళ భర్త దిల్ సుఖ్ నగర్ లోని వశిష్ట జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా పని చేసేవాడు. ఏడాది క్రితం ఆయన మృతి చెందాడు. చనిపోయాడు. దీంతో భర్త స్థానంలో భార్య గీతవైద్యకు అదే కళాశాలలో లెక్చరర్ గా ఉద్యోగం వచ్చింది. అదే కళాశాలలో పని చేసే ప్రిన్సిపాల్ సౌమ్య నీకు ఏవైనా దోషాలు ఉంటే ఎల్బీనగర్ కు చెందిన శివస్వామి అనే బాబా పొగోడుతాడని గీతవైద్యకు అతడిని పరిచయం చేసింది. ప్రిన్సిపాల్ పరిచయం చేయడంతో శివస్వామిని నమ్మిన గీత వైద్య అతను చెప్పినట్లు పూజలు చేయడం ప్రారంభించింది. శివస్వామి ఆమెతో దోష నివారణ పూజలు చేయించే క్రమంలో గీత వైద్యంను భయపెట్టడం ప్రారంభించాడు. మీ ఇంట్లో చాలా పెద్ద దోషముందని ఇంకా పెద్ద పూజలు చేయాలంటూ ఆమె నుంచి రూ.1.70 లక్షల వరకు వసూలు చేశాడు. ఈ క్రమంలోనే ఆమెను శ్రీకాళహస్తికి తీసుకెళ్లి పూజలు చేయించాడు. పూజల తర్వాత కొన్ని రోజులకు ఇంకా దోషం పోలేదంటూ దిల్ సుఖ్ నగర్ లోని కనకదుర్గ దేవాలయానికి శివ స్వామి గీత వైద్యను తీసుకెళ్లి భయపెట్టి ఆమె దగ్గర నుంచి 26 తులాల బంగారం తీసుకున్నాడు. కొద్ది రోజులకు నీవు పూజలు చేయడంతో నీ దోషం తగిలి ఓ పూజారి మరణించాడని, అతని కుటుంబ సభ్యులు రూ.50 లక్షలు డిమాండ్ చేస్తున్నారని భయపెట్టి గీతవైద్య ఉంటున్న ఇల్లు(ప్లాట్) డాక్యుమెంట్లను శివ స్వామి తీసుకున్నాడు. ఇటీవల ఈ విషయం తెలిసి మెడిసిన్ చదువుతున్న గీతవైద్య కూతురు వెంటనే తల్లిని తీసుకొని ఎల్బీనగర్ లో ఉంటున్న శివస్వామి ఇంటికి వెళ్లి మాకు పూజలు, మంత్రాలు ఏమి వద్దు,దోశం పోకున్నా పర్వాలేదు. మా ప్లాట్ డాక్యుమెంట్లు ఇవ్వాలని గొడవ చేసి వాటిని తీసుకుంది. తన తల్లి వద్ద తీసుకున్న బంగారం గురించి ఆమె అడిగితే శివ స్వామి ఇవ్వలేదు. దీంతో కాచిగూడకు ఆమె తల్లితోపాటు కాచిగూడ పోలీస్ స్టేషన్ కు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఈ సంఘటనలు అన్నీ మార్చి 17 తేదీ నుంచి ఏప్రిల్ 3వ తేదీలోపు జరిగినట్లు పోలీసులు తెలిపారు.

# ఈ రోడ్లపై ప్రయాణిస్తే నడుములు విరగాల్సిందే..!

### అంబర్ పేట గాంధీ బొమ్మ పరిసరాల్లో గోతుల మయంగా మారిన రోడ్లు



**అంబర్ పేట, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** అంబర్ పేట ఫ్లైఓవర్ పైనుండి వాహనాల రాకపోకలకు అనుమతించిన, కింది భాగంలో ఫ్లైఓవర్ కు ఇరువైపులా పాడైపోయిన రోడ్ల దుస్థితిని సంబంధిత కాంట్రాక్టర్ గాని, నేషనల్ హైవే అథారిటీ అధికారులు గాని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రధానంగా వాణి ఫోటో స్టూడియో నుండి గాంధీ బొమ్మ వరకు, బుర్జుగల్లీ నుంచి ముక్రం హోటల్ వరకు రోడ్లు పూర్తిగా పాడైపోయి గోతుల మయంగా తయారయ్యాయి. ప్రస్తుతం ఈ రోడ్లపైనే వాహనదారులు రాకపోకలు సాగించాల్సిన దుస్థితి ఏర్పడింది. అడుగడుగున గోతులతో నిండిన ఈ రోడ్లపై ప్రయాణిస్తే తమ నడుములు విరుగుతున్నాయని ద్విచక్ర వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ గోతులయంగా మారిన రోడ్లపై కార్లు, ఇతరత్రా వాహనాలు వెళ్తే బండి షాక్ అబ్జెల్స్ విరిగి పోతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఈ రోడ్ల దుస్థితికి ఫ్లై ఓవర్ కాంట్రాక్టర్ బాధ్యుడని, అయినప్పటికీ సదర్ కాంట్రాక్టర్ రోడ్లకు మరమ్మతులు చేయించడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. రానున్న ఆదివారం ఈ ప్రాంతం నుంచి శ్రీరామనవమి శోభాయాత్ర ప్రారంభమవుతుందని, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారని వారు గుర్తు చేశారు. అదేవిధంగా శ్రీ రమణ చౌరస్తాలో కొత్తగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ భారీ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఈ నెల 14వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని స్థానికులు తెలిపారు. ఈ విషయం తెలిసినప్పటికీ సంబంధిత అధికారులు గానీ, ఫ్లై ఓవర్ కాంట్రాక్టర్ గాని పాడైపోయిన రోడ్లకు మరమ్మతులు చేయించడం లేదని ఆరోపణలు ఉన్నాయి.



జనహృదయ నేత అద్దంకి దయాకర్ కు మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుర్రి మహేష్, ఘట్కేసర్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగులపల్లి శ్రీనివాస్ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

*-పీర్జాదిగూడ, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):*

## శ్రీరామనవమికి ముస్తాబైన ధ్యానాంజనేయ స్వామి ఆలయం

### ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి ఆహ్వానం



**కర్మన్ ఘాట్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** శ్రీరామనవమి పండుగ సందర్భంగా ప్రసిద్ధి చెందిన శ్రీ కర్మన్ఘాట్ హనుమాన్ ఆలయంలో జరిగే సీతారామచంద్ర స్వాముల వార్ల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించుటకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆలయ ఈవో ఎన్ లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు స్వామివార్ల కళ్యాణోత్సవం, సాయంత్రం 6:30 కు రథోత్సవం నిర్వహిస్తారని తెలిపారు. ఆలయ వేద పండితులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి లకు సీతారామచంద్ర స్వామివారి కళ్యాణ ఆహ్వాన పత్రికను అందజేశారు. అర్చకులు వేద ఆశీర్వచనం, స్వామి వారి శేష వస్త్రాలు, ప్రసాదాలు వారికి అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ధర్మకర్త మధుసాగర్, ఆలయ అధికారి వెంకటయ్య, అర్చకులు సంతోష్ శర్మ, ముత్యాల శర్మ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్



**తాండూరు, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, బషీరాబాద్ మండల తహసీల్దార్ వై.వెంకటేష్ తో కలిసి బషీరాబాద్ మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రజలందరికీ సన్న బియ్యం అందించడం జరుగుతుందని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మునీర్ అహ్మద్, ప్రజలు పాల్గొన్నారు.

## కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్



**అల్వాల్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నానని కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ అన్నారు. శుక్రవారం ఆయన, మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని కౌకూర్ లోని ధరణి ఎన్ క్లేవ్ వద్ద రూ 38 లక్షల ఖర్చుతో నూతనంగా చేపట్టబోయే సిసి రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో కాలనీ కమిటీ ప్రెసిడెంట్ సూర్య వెంకట రత్నం, రవి, భూషణ్, రవీందర్, సునీల్, దేవేందర్, శివారెడ్డి, విశ్వం, ఆనంద్, తివారీ, మాధవ రెడ్డి, అరుణ, కృష్ణవేణి,శారదా, కాంగ్రెస్ కమిటీ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మల్లికా ర్జున్, వెంకటేష్ గౌడ్, గౌతమ్, దేవా, లడ్డూ, నర్సింగ్, చిం టూ, వెంకట్, భగీరథ్, సంజీవ, శ్రీశైలంయాదవ్, చందూ,శివ,నాగరాజ్, శ్రీకాంత్,కోటి, చారి తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లి క్రిమినల్ కోర్ట్ బార్ సోసియేషన్ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించిన న్యాయవాది, అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్.

*-అంబర్ పేట్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):*

## యువత బెట్టింగ్ యాప్స్ జోలికి వెళ్లొద్దు

### నార్సింగి ఇన్స్పెక్టర్ హరికిషన్ రెడ్డి



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** యువత ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని, సైబర్ క్రైమ్ నేరాలకు పాల్పడకుండా బెట్టింగ్ యాప్ ల జోలికి పోకుండా తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని నార్సింగి ఇన్స్పెక్టర్ హరికిషన్ రెడ్డి అన్నారు.గండిపేట్ మండలంలో యువతకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఇన్స్పెక్టర్ హరికృష్ణన్ రెడ్డి మాట్లాడుతూ తప్పుదారిలో వెళుతూ తమ బంగారు భవిష్యత్తులను నాశనం చేసుకోవద్దన్నారు. తమ తల్లిదండ్రులు తమపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని,ఆ ఆశలను నెరవేర్చే విధంగా యువత పయనించాలన్నారు. తప్పుదారిలో వెళుతూ తమ జీవితాలను జైలు పాలు చేసుకోవద్దని సూచించారు.గ్రామ యువత పోలీసు సిబ్బంది అధికారులు గ్రామ పెద్దలు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**మంథని, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** ఇటీవల అకాల మరణం చెందిన పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు అరిశనపెల్లి శ్రీనివాస్ కుటుంబానికి స్నేహితులు శుక్రవారం రెండు లక్షల ఆర్థిక సాయం అందజేశారు. వివరాల్లోకి వెళ్తే మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన అరిశనపెల్లి శ్రీనివాస్ కొద్ది రోజుల క్రితం అకాల మరణం చెందాడు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు కుటుంబానికి అండగా నిలవడానికి నగదు సేకరించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం సంతాప సభకు హాజరైన స్నేహితులు మాట్లాడుతూ అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పంచుకునే ఆప్తమిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమన్నారు. భౌతికంగా మా మధ్య లేకపోయినా మిత్రునితో గడిపిన క్షణాలు, మాపై చూపించిన ఆదరాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయన్నారు. శ్రీనివాస్ కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఢిల్లీ (ఆర్కెస్ట్రా కళాకారుల బృందం) వారి ఆత్మీయ అభిమానంతో చేసిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్ డి ఓలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక


### పలమనేరు ఆర్డీఓ భవాని



**పలమనేరు, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** ఈ నెల 7వ తేదీ పలమనేర్ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పలమనేరు ఆర్డిఓ భవాని శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఆమె తెలిపిన వివరాల మేరకు పలమనేరు డివిజన్ పరిధిలోని 10 మండలాలకు సంబంధించిన ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి స్వయాన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హాజరు కానున్నట్లు ఆమె తెలిపారు.పది మండలాల సంబంధించిన ప్రజలు స్వయాన వారి సమస్యలను జిల్లా కలెక్టర్ కు తెలుపుకోవాల్సి ఉందని వివరించారు. రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం చాలా శుభ పరిణామం అని ఆర్డిఓ పేర్కొన్నారు. ఏప్రిల్ ఏడవ తేది సోమవారం ప్రజా ఫిర్యాదులు పరిష్కారం నిమిత్తం 10 మండలాల గ్రామాల రైతులకు సంబంధించిన సమస్యలను తెలుపుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కూరగాయల మార్కెట్ ను శుభ్రం చేయించిన సీఐ

### బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు



చంద్రగిరి, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్): తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల దినసరి కూరగాయల మార్కెట్ పరిసరాలను సి.ఐ సుదర్శన్ ప్రసాద్ పర్యవేక్షణలో పంచాయతీ కార్మికులతో శుక్రవారం శుభ్రం చేపించారు.ఈ సందర్భంగా పాకాల సి.ఐ సుదర్శన్ ప్రసాద్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కొంతమంది ఆకతాయిలు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఆకతాయిలు బహిరంగంగా మద్యం సేవిస్తున్న ప్రదేశాలను పరిశీలించి శుభ్రం చేపించామని పేర్కొన్నారు.సమీప ప్రదేశంలో పంచాయతీ సిబ్బందితో కలిసి కంప చెట్లను,ముండ్ల పొదలను శుభ్రం చేసి అక్కడ పెక్సీలను ఏర్పాటు చేసి హెచ్చరికలను జారీ చేశామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రవి,శీను,పోలీస్ సిబ్బంది,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి



**వలిగొండ, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సన్నబియాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో రేషన్ దుకాణంలో సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వం అర్హులైన ప్రజలందరికీ సన్నబియ్యం పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో ప్రజా పంపిణీ ద్వారా ఇకపై ప్రతినెల నుండి సన్న బియాన్ని అందజేయడం జరుగుతుందన్నారు.ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలనాత్మక నిర్ణయాన్ని తీసుకున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవతో నియోజకవర్గం ఎన్నో విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ, బండారు నరసింహారెడ్డి, సుక్క ముత్యాలు, బండారి మైపాల్ రెడ్డి,జింకల దానయ్య, చెమ్మయ్య పోలపాక నరసింహ, కసిర బోయిన లింగయ్య పూరపాక యాదయ్య, కొణితల కరుణాకర్, బండి రవి,పిట్టల సుధాకర్ అనంత చారి, కల్లెంబాల్ శంకర్ గౌడ్, సత్యనారాయణ, వేముల ఎట్టయ్య, ఐరపాక స్వామి ఎర్ర సాయి కందుకూరు సంజీవ, మద్రి ముత్యాలు, సత్తయ్య, బుర్ర శ్రీశైలం, రేఖ మత్స్యగిరి పాత నరసింహ, సుర్కంటి నాగేందర్ రెడ్డి, కోయగూర మధు,రేషన్ డీలర్లు కేదారి శీను, పురమ అండాలు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భువనగిరికి చేరిన ఉద్యమకారుల చైతన్య యాత్ర




**భువనగిరి, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** ఈనెల 21న సికింద్రాబాద్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్లీనరీని విజయవంతం చేయాలని కోరుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ చేపట్టిన చైతన్య యాత్ర శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లాకి చేరింది. ఈ చైతన్య యాత్రకు తెలంగాణ ఉద్యమకాల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమకారులు తరలివెళ్లి చీమ శ్రీనివాస్ కు ఘన స్వాగతం పలికారు. బీబీనగర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి యాదాద్రి భువనగిరి జిల్లా యాత్ర చేపట్టి అనంతరం భువనగిరి పట్టణ కేంద్రంలోని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి, అమరవీరుల స్తూపాలకు పూలమాలలు వేసి అనంతరం చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జిట్టా బాల కృష్ణారెడ్డిది క్రియాశీలక పాత్రని ఆయన ఆశయాలు సాధించాలంటే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్.కె చాంద్ పాషా, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కళ్లెం లక్ష్మారెడ్డి,తొలిమలిఉద్యమకారుడుబట్టురామచంద్రయ్య, ఉద్యమకాలపురం జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు గంధ మల్లమ్మ, వలిగొండ మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, మన పేట మండల అధ్యక్షుడు నోముల శంకర్, జిల్లా సాంస్కృతిక విభాగం కార్యదర్శి మల్ల వెంకటేశం గౌడ్ ,జిల్లా కార్యదర్శి స్వామి, కన్నెకంటి శ్రీనివాస్ చారి, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షురాలు ఐటి పాముల పుష్ప, ఉపాధ్యక్షుడు ఎక్కలదేవి శ్రీనివాస్, కొండూరు సత్తయ్య, కొండూరు శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా మహా బైక్ ర్యాలీ



### సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు

**వలిగొండ, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** వలిగొండలో ఈనెల 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో జరుగు మహా బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక వలిగొండ మండల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో సామాజిక ప్రజాసంఘాల మండల విస్తృత సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్,మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నగేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న అందరూ ఏకగ్రీవంగా 14వ తేదీన జరిగే మహా బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని నిర్వహించి, మధ్యాహ్నం 12 గంటలకు ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణానికి చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్వో ఆఫీస్ నుండి అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించి వలిగొండ పట్టణంలో ఎస్సీ కాలనీ మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ ఉంటుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో సభ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల నుండి అంబేద్కర్ అభిమానులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు వివిధ సామాజిక ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు సిర్పంగి స్వామి,సాయిని యాదగిరి,దుబ్బ దానయ్య,పెరుమాండ్ల యాదగిరి,రాపోలు పవన్ కుమార్, దుబ్బ రామకృష్ణ, సంగిశెట్టి క్రిస్టఫర్,శీలం స్వామి, దుబ్బ లింగం, కాశమల్ల శేఖర్,చేగురి అజయ్,సలిగంజి బిక్షపతి, మస్కు నరసింహ, జోగు అంజయ్య, పోలేపాక మత్స్యగిరి,ఎడవెల్లి అనిల్,కందుల అంజయ్య, పోలేపాక కుమారస్వామి,ఏటెల్లి నరసింహ,సుద్దాల సాయికుమార్, సూరారం మధు,పల్లెర్ల మధు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలి



### బిజెపి మేడ్చల్ నేత ఏనుగు సుదర్శన్ రెడ్డి

**మేడిపల్లి, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** ప్రజల సమస్యలకు పరిష్కారం సత్వరమే చూపకుంటే పిఎంసి కార్యాలయంను ముట్టడిస్తామని బిజెపి మేడ్చల్ నేత ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని అయోధ్య నగర్, సుమా రెసిడెన్సీ కాలనీలలోని మురుగునీరు త్రాగునీటితో కలసిపోయి ప్రజలు అవస్థలు పడుతున్నా, అధికారులు మాత్రం కుంటి సాకులు చెప్పడం పరిపాటిగా మారిందన్నారు. అధికారులు తక్షణమే పనులు చేపట్టాలని లేనిచో కార్యాలయంను ముట్టడిస్తామన్నారు. అక్కడ ఉన్న కంపెనీలు కాలుష్య వ్యర్థాలు మురుగు నీటి కాలువల్లో వదలడం వల్ల ఆ నీరు త్రాగునీటితో కలసి ప్రజల అనారోగ్య బారిన పడుతూ ఆఖరికి కిడ్నీ సంబంధిత వ్యాధులకు గురవుతున్నారన్నారు. ప్రజలు కడుతున్న పన్నులతో జీత భత్యాలు తీసుకుంటూ వారి సమస్యలను పరిష్కారం చేయకుండా జాప్యం చేయడం సరికాదన్నారు. రోడ్ల పైకి మురుగు నీరు చేరడం వల్ల ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాలంటూ కమిషనర్ కు వినతి పత్రమును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, జిల్లా యువమోర్చా అధ్యక్షుడు పవన్ రెడ్డి, శాదకొండ కరుణాకర్ రెడ్డి, స్వరూప్ చంద్ర, సుధాకర్ చారి, కాలనీవాసులు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు

### కార్పొరేటర్ మేకల సునీత యాదవ్



**మల్కాజిగిరి, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** గౌతంనగర్ రైల్వే ట్రాక్ సమీపంలో నిరంతరం రోడ్డుపై పొంగిపొర్లుతున్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ అన్నారు. శుక్రవారం ఆమె, జలమండలి, జిహెచ్ ఎంసి, రైల్వే శాఖల అధికారులతో కలిసి గౌతంనగర్ రైల్వే ట్రాక్ సమీపంలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భం గా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇక్కడ అనునిత్యం డ్రైనేజీ నీరు పారుతుండ టంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, జలమండలి ఏఈ నవీన్, జిహెచ్ఎంసిఐ దివ్య జ్యోతి, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## అరూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ



**వలిగొండ, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమం పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జినుకలదానయ్య అరూరు పాల సొసైటీ చైర్మన్ రెబ్బస్ సత్యనారాయణ సింగిల్ విండో డైరెక్టర్ఆవుల స్వామి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి సిపిఐ వలిగొండ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య మాజీ సర్పంచ్ చెమ్మయ్య గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్ తుమ్మల సంతోష్ కుమార్ మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ బండి రవికుమార్ సింగల్ విండోఆవుల స్వామి గడ్డల నరసింహ ఆవుల అంజయ్య జినుకలఉదేశ్గడ్డల కొమురయ్య ఎలిమినేటి పెంటయ్య పూడూరుమల్లేశం మహిళలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యాలు పదిలం

### జిల్లా వ్యవసాయ సాధికార సమితి డిపిఎం షణ్ముగం



**రామచంద్రపురం, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** రైతులందరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పంటలను సాగు చేయడానికి మక్కువ చూపాలని జిల్లా వ్యవసాయ సాధికార సమితి డిపిఎం షణ్ముగం కోరారు. శుక్రవారం వెలుగు కార్యాలయంలో మహిళా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో పండించిన ధాన్యాలను ఆహారంగా తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చు అన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారిణి స్రవంతి మాట్లాడుతూ వ్యవసాయానికి రసాయన ఎరువుల ఎరువులు ఉపయోగించడం కన్నా,కషాయాలుఉపయోగిస్తే మంచితన్నారు. ప్రకృతి వ్యవసాయంతో తక్కువ పెట్టుబడితో అధిక పంట దిగుబడిన సాధించవచ్చని తెలిపారు. ఎంపీడీవో ఇందిరమ్మ మాట్లాడుతూ రైతులు పొలాలలో ప్రకృతి వ్యవ సాయంతో పండించిన కూరగాయలకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం మానవ జీవన ప్రమాణాల పెంపుకునాందనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం గురుమూర్తి, పట్టాభి రెడ్డి, మహిళా రైతులు, వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలి



**కీసర, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** భారత దేశ తొలి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జన్మదిన పురస్కరించుకొని కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో చీర్యాల మల్లన్న గుడి వద్ద మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని కొమ్ము సుదర్శన్ కీసర మండల అంబెద్కర్ సంఘం అధ్యక్షుడు కోరారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిదులు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘాల అధ్యక్ష, కమిటీ సభ్యులు నాయకులు ఉద్యమకారులు యువకులు మహిళలు చిన్నారులు వివిధ గ్రామాల సంఘాల నాయకులు మొత్తం తరలివచ్చి చీర్యాల మల్లన్న గుడి వద్ద బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద ప్రారంభమగునని ఆయన అన్నారు. దేశానికి చేసిన సేవలు మరువలేనివని, అతని సేవలకు మనమిచ్చే ఘన నివాళి ఆయన జయంతి వేడుకలు జరిపి, ఆయన మాటలు గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు.

# ముస్తాబాద్ లో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం

### ముదిరాజులను బిసి డి, నుండి బిసి ఏ, కు మార్చాలి



**ముస్తాబాద్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్)::** ముస్తాబాద్ మండల కేంద్రంలో ముదిరాజుల సంఘం మండల అధ్యక్షుడు ఇట్లా రాంగోపాల్ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మనమంతా ఐక్యమత్యంగా ఉండి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో గెలుపొంది రాజ్యాధికార దిశగా ముందుకు సాగుదామని సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యులుగా విచ్చేసిన ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు నీలం మధు మాట్లాడుతూ ముదిరాజులను బీసీడీ నుండి బీసీఏ కు మార్చేందుకు ప్రభుత్వంతో తమ వంతు కృషి చేస్తానని వెల్లడించారు. మండలానికి చెందిన ముదిరాజ్ కుల బాంధవులు పట్టణ కేంద్రంలో డిజె సౌండ్ల మధ్య భారీ ఆత్మీయ సమ్మేళన ర్యాలీని చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నీలం మధు, రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జగన్మోహన్, రాష్ట్ర మాజీ ఫిషరీస్ చైర్మన్ పిట్టల రవీందర్, ముదిరాజ్ చొక్కాల రాముతో పాటు పలువురు రాష్ట్ర నాయకులు హాజరై ముదిరాజ్ కుల బాంధవులను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలో అత్యధికంగా జనాభా కలిగిన సామాజిక వర్గం ముదిరాజులే నని పేర్కొన్నారు. ముదిరాజులు ఐక్యమత్యంగా లేకపోవడంతోనే రాజకీయంగా,ఆర్థికంగా ఎదగలేక పోతున్నారన్నారు. ముదిరాజులు ఏకమైతే ప్రభుత్వాలనే గద్దె దింపవచ్చని తెలిపారు. ముదిరాజులు ఐక్యమత్యంతో ఉంటూవిద్యలో ముందుకు సాగినప్పుడు రాజకీయంగా, ఆర్థికంగా ఎదుగుతామన్నారు. ఇప్పటికైనా కలిసికట్టుగా ఉండి రానున్న స్థానిక సంస్థల్లో ఇతర కులాలను కలుపుకొని అన్ని స్థానాలలో అత్యధిక శాతం గెలుపొందాలన్నారు. అప్పుడే రాష్ట్రంలో తమ సత్తాను చాటుకోవచ్చని సూచించారు. ముఖ్యంగా ముదిరాజులు అనేక సంవత్సరాలుగా పోరాడుతున్న బీసీడీ నుంచి ఏ లోకి మార్చే అంతవరకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి తమ హక్కులను సాధించుకుందామని నీలం మధు తెలియజేశారు. తమ గ్రామాలలో ఫిషరీస్ లో జరుగుతున్న ఇబ్బందుల పరిష్కారం కోసం కృషి చేస్తూ చేస్తామన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో హైకోర్టు న్యాయవాది డి ఎల్ పాండు, బీసీ స్టేట్ కన్వీనర్ చెన్నవేని రాము, డి ఎఫ్ సి ఎస్ ప్రెసిడెంట్ చొప్పరి రామచంద్రం, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హనుమాన్లు, రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి షాడ శ్రీనివాస్, కోశాధికారి రంజాన్ వెంకటేష్,నాయకులు గజ్జల రాజు, రంజాన్ నరేష్,ముచ్చర్ల శ్రీనివాస్, గీస, బిక్షపతి, గొడుగు శంకర్, గీస శంకర్, కర్ణాల భద్రాచలం, మహిళలు, వివిధ మండలాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవ సాయంతో ఆరోగ్యకరమైన ఆహారం

### అగ్రికల్చర్ ఏ.ఓ పుష్పావతి



**చంద్రగిరి, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల ఎమ్మెస్ కార్యాలయం నందు మండల లెవెల్ కన్వర్జేన్సీ సమావేశం శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం నందు పాకాల మండల హెచ్.ఓ శైలజ,ఏ.ఓ పుష్పావతిల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎం.సి.ఆర్.పి రాధాకృష్ణారెడ్డి,ఎం.టి శ్రీదేవి,ఎన్.ఎఫ్.ఏ గీతా రాణి, ఎస్.ఆర్.పి భానుమూర్తి,ఏ.పి.ఎం రామ్మోహన్,ఏ.పీ.ఓ ఆషారాణి విచ్చేశారు. మన ప్రకృతి వ్యవసాయ జరిగే గ్రామం నందు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ కరెక్ట్ గా చేసుకొని గ్రామంలోని రైతులందరూ తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా ముందుకు రావాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పొలంలో పిఎండిఎస్ 20నుంచి 30రకాల విత్తనాలను కలిపి భూమిలో చల్లుకొని 365 రోజులు భూమి కప్పి ఉంచే విధంగా ఉండాలని తెలియజేశారు. భూమిలోని సూక్ష్మజీవులు వృద్ధి చెంది మొక్కలకు పోషకాలు పుష్కలంగా అంది పంటలు దిగుబడి పెరగడం జరుగుతుంది. అదేవిధంగా విషరహిత ఆహారాన్ని అందరూ తీసుకునే దానికి వీలుగా ఉంటుందని, ఇటువంటి విషరహిత ఆహారాన్ని ఉత్పత్తి చేయడానికి మహిళా సంఘాల ద్వారా మహిళలు ముందుకు రావాలని మహిళల ద్వారా నైతే ఈ ప్రకృతి వ్యవసాయం అనే ప్రోగ్రాం విజయవంతంగా ముందుకు సాగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఈవిసికి నమ్మకం. అందరూ ప్రకృతి వ్యవసాయం ఆచరించి ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తి చేసి,తోటి రైతులకు ఆదర్శవంతంగా ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీ.సీలు, ఐ.సి.ఆర్.పిలు,వి.ఓ లీడర్లు,ఎమ్మెస్ లీడర్లు,సంఘమిత్రాలు,పకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలి




**కీసర, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** భారత దేశ తొలి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జన్మదిన పురస్కరించుకొని కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో చీర్యాల మల్లన్న గుడి వద్ద మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని కొమ్ము సుదర్శన్ కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిదులు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘాల అధ్యక్ష, కమిటీ సభ్యులు నాయకులు ఉద్యమకారులు యువకులు మహిళలు చిన్నారులు వివిధ గ్రామాల సంఘాల నాయకులు మొత్తం తరలివచ్చి చీర్యాల మల్లన్న గుడి వద్ద బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద ప్రారంభమగునని ఆయన అన్నారు. దేశానికి చేసిన సేవలు మరువలేనివని, అతని సేవలకు మనమిచ్చే ఘన నివాళి ఆయన జయంతి వేడుకలు జరిపి, ఆయన మాటలు గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు.

# సన్నబియ్యం పంపిణీలో.. అక్రమాలు జరిగితే చర్యలు తప్పవు

### కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి ఉత్తమ్ కుమార్, సీ.ఎస్ శాంతికుమారి

**సంగారెడ్డి, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదల కోసం చేపట్టిన సన్న బియ్యం పథకం సక్రమంగా అమలు చేయాలనీ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కూమరి తో కలసి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉచిత సన్నబియ్యం పంపిణీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని పేర్కొన్నారు. ప్రతీ పేద కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యం అందించాలన్న లక్ష్యమని పేర్కొన్నారు. సంవత్సరానికి సుమారు రూ.13, వేల కోట్ల భారం ఉన్నా పేదల కోసం ఆహార భద్రత కోసం ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని తెలిపారు. రాష్ట్రంలో 80-84 శాతం మంది నిరుపేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి జరుగుతోందని పేర్కొన్నారు. బియ్యం పంపిణీ సజావుగా సాగేందుకు జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పని చేయాలనీ సూచించారు. రేషన్ దుకాణాల్లో నిల్వలు




సమయానికి చేరేలా, డీలర్లు కార్డుదారుల సంఖ్య మేరకు సరిపడా నిల్వలు ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంపిణీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని తెలిపారు. ఎక్కడైయిన అవినీతి, అక్రమాలు జరిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నెల 6న శ్రీరామ నవమి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలంలో దళిత, గిరిజన కుటుంబాలతో కలిసి భోజనం చేయనున్నారని తెలిపారు. ఆయా జిల్లాల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు పేదల ఇండ్ల ల్లో వారితో కలిసి భోజనం చేయాలని సూచించారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జిల్లాలో సన్నబియ్యం పంపిణీ సజావుగాకొనసాగుతోందన్నారు. నాణ్యమైన బియ్యం ఉచితంగా అందించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంకా సన్న బియ్యం అందని వారికి కూడా ప్రత్యేక ప్రణాళికలతో త్వరితగతిన పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. సజావుగా పంపిణి జరిగేలా రేషన్ డీలర్లకు ముందస్తు సూచనలు జారీ చేయడం జరిగిందన్నారు. ఆహార భద్రతా కార్డు వున్నవారందరికి బియ్యం చేరేలా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా టీడీఆర్ బాండ్ల దరఖాస్తుల పరిశీలన

### టీడీఆర్ మేళాకు విశేష స్పందన


**తిరుపతి, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** మాస్టర్ ప్లాన్ రోడ్లలో స్థలాలు కోల్పోయిన వారికి టీడీఆర్ బాండ్ల దరఖాస్తుల ధృవీకరణ జరుగుతోందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో టిడిఆర్ బాండ్ల దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక మేళాను కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణంలో భాగంగా స్థలాలు కోల్పోయిన వారికి త్వరితగతిన టిడిఆర్ బాండ్లు ఇచ్చేందుకు వారం రోజుల పాటు ప్రత్యేక మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మేళాకు విశేష స్పందన లభిస్తోందని అన్నారు. భూములు కోల్పోయిన వారి దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా నమోదు చేస్తున్నామని అన్నారు. అటు తరువాత కమిటీ పరిశీలించి ఎండార్స్మెంట్ ఇస్తామని, తరువాత గిఫ్ట్ డీడ్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. గతంలో ఎక్కువ మంది నివాస యోగ్యమైన స్థలాలకు కమర్షియల్ డోర్ నంబర్ తో రిజిస్టర్ చేశారని అన్నారు. అటువంటి వాటిని, సరైన ధృవ పత్రాలు జతపరచని వాటిని షార్ట్ ఫాల్ చేయడం జరిగిందని అన్నారు. వీరందరూ సరైన ధ్రువపత్రాలతో వస్తే ఆన్లైన్ చేయడం జరుగుతుందని అన్నారు. భూ తగాదాలు ఉన్న వాటిని మరోమారు పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. ఈ గిఫ్ట్ డీడ్ చేయించే విషయాలను తిరుపతి, రేణిగుంట సబ్ రిజిస్టర్ లకు తెలపడం జరిగిందని అన్నారు. మొదటి విడత తొమ్మిది దరఖాస్తులు పరిశీలించగా ఎనిమిది సరైన ధృవ పత్రాలు లేకపోవడంతో



షార్ట్ ఫాల్ పెట్టామని అన్నారు. అన్ని దరఖాస్తులు సక్రమంగా ఉండి, వ్యాపార యోగ్యమైన భవనం పోవడంతో జబ్బర్ లే ఔట్ నందు ఒకటి టిడిఆర్ బాండు మాత్రం ఇచ్చామని తెలిపారు. ఈ మేళాను భూములు కోల్పోయిన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసులు పాల్గొని టీడీఆర్ బాండ్ల దరఖాస్తులను పరిశీలించి, మాస్టర్ ప్లాన్ రోడ్ల వారీగా వివరాలు సేకరించారు. టీడీఆర్ బాండ్ల దరఖాస్తుల పరిశీలన, వాలిడేషన్, రిజిస్ట్రేషన్ చేసే విధానంపై వివరించారు. ఈ మేళాలో తిరుపతి, రేణిగుంట సబ్ రిజిస్ట్రార్లు, డీసీపీ మహాపాత్ర, ఏసిపి లు బాలాజి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తాటి ముంజల్లో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు

### ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రీనివాస్




**బెల్లంకొండ, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** ఎండాకాలంలో దొరికే తాటి ముంజల వలన బోలెడు ఉపయోగాలు ఉంటాయి. తాటి ముంజలు చూడటానికి జెల్లీలా, మృదువుగా ఉంటాయి. ఏప్రిల్ నెల నుండి మొదలుకొని మే నెల చివరి వరకు తాటి ముంజలు మనకు పుష్కలంగా దొరుకుతాయి. ఎలాంటి కల్తీలేని పకృతి వరప్రసాదాయిని ఏదైనా ఉంది అంటే అది తాటి ముంజలే. తాటి ముంజలు తినడం వలన మీ కడుపు త్వరగా చల్లబడుతుంది తాటి ముంజలలో మన శరీరానికి కావాల్సిన బోలెడు పోషకాలు ఉంటాయి. ఎండాకాలంలో చెమటతో త్వరగా డిహైడ్రేషన్ అయ్యేవారికి తాటి ముంజలు శరీరం హైడ్రేట్ అయ్యేలా చేస్తాయి. వర్క్ రీత్యా ఎక్కువగా బయట గడిపేవారు రోజుకు బాడీకి సరిపోయేంత మంచి నీరు తాగకపోవడం వలన కిడ్నీలలో రాళ్ళు ఏర్పడతాయి. ఈ సమస్య ఉన్నవాళ్ళకు కూడా తాటి ముంజలు దివ్యౌషధం. తాటి ముంజలతో బరువుకు చెక్ కడుపులో మంట, మూత్ర విసర్జన సమయంలో పొత్తికడుపులో భరించలేని నొప్పితో బాధ పడేవారు క్రమం తప్పకుండా ఒక పదిహేను రోజులు పాటు లేత ముంజలను తినాలి. ఇక తాటి ముంజలలో శరీరానికి కావాల్సిన ఏ, బీ, సి విటమిన్లు, ఐరన్, జింక్, ఫాస్పరస్, పొటాషియంవంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. తాటి ముంజలు మన శరీర బరువు తగ్గటానికి ఎంతగానో దోహదం చేస్తాయి. తాటి ముంజలతో శరీరానికి శక్తి తాటి ముంజలు కాలేయ సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. ఈ ముంజలలో అధిక మొత్తంలో ఉండే పొటాషియం మన శరీరంలో ఉండే విష పదార్థాలను తొలగిస్తుంది. తాటి ముంజలు మన శరీరానికి కావాల్సిన శక్తిని ఇచ్చి అలసటను తగ్గిస్తాయి. ఇక ఎండాకాలంలో చాలా వేడి చేసి ఇబ్బంది పడే వారు తాటి ముంజలను తింటే శరీరం చల్లబడుతుంది. శరీరానికి చలువ చేకూర్చే తాటి ముంజలను ఐస్ యాపిల్ అని కూడా పిలుస్తారు. తాటి ముంజలు సమ్మర్ లో చాలా అవసరం తాటి ముంజలలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. శరీరానికి మేలు చేసే పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వేసవి కాలంలో మన శరీరం నుండి చెమట బయటకు పోతుంది. శరీరంలోని పోషకాలు చెమట రూపంలో బయటకు పోతాయి. వాటిని భర్తీ చేయటానికి తాటి ముంజలు ఎంతో అవసరం. కావున మనకు ప్రకృతి పరంగా ఏ కాలంలో లభించే పండ్లు కూరగాయలు ఆ కాలంలో తప్పకుండా మనం తీసుకోవాలి తీసుకుంటే ఆ కాలాల్లో వచ్చే వ్యాధుల నుండి రక్షించుకోవచ్చు తెలిపారు.

# బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయవద్దు

### సైన్ బోర్డ్స్ ద్వారా మల్కాజిగిరి సర్కిల్ ప్రజలకు అవగాహన: డీసీ రాజు

**మల్కాజిగిరి, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** బహిరంగ ప్రదేశాలలో, రోడ్లకు ఇరువైపులా చెత్త వేస్తే జరిమాన వేయి అని తెలిపే సైన్ బోర్డ్స్ ద్వారా మల్కాజిగిరి సర్కిల్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం సర్కిల్ డీసీ రాజు సైన్ బోర్డు ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ 20 24 లో భాగంగా మల్కాజ్గిరి సర్కిల్ లోని వివిధ ప్రాంతాలలో ముఖ్యంగా ప్రధాన రహదారుల యందు బహిరంగంగా చెత్త వేయు ప్రాంతాలను గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. ఎవరైనా చెత్త వేస్తే నేరము కింద భావించి వారికి రూ.వేయి జరిమానా విధిస్తామని తెలుపుతూ సైన్ బోర్డులు ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. మల్కాజిగిరి సర్కిల్లో పారిశుద్ధ్యం మెరుగుదలకై అనేక చర్యలు చేపడుతున్నట్లు, బహిరంగంగా చెత్త వేయుప్రాంతాలను గుర్తించి స్థానిక కార్పొరేటర్లు, ప్రజల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం జరుగుతున్నదని తెలిపారు. అదేవిధంగా అవగాహన కార్యక్రమాలు అనేక రకాలుగా చేపట్టుచున్నట్లు తెలిపారు. సైన్ బోర్డు ఏర్పాటుకు అడగగానే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 20 సైన్ బోర్డ్స్, 1 సీసీ కెమెరా సుమారు 35 వేల రూపాయల విలువగల వాటిని అందించినటు అరుష్ సుజుకి యాజమాన్యం విశేష్ కుమార్ జైస్వాల్ జనరల్ మేనేజర్ అరుష్ సుజుకి కి ధన్యవా దాలు తెలిపారు. మల్కాజ్గిరి పారిశుద్ధ్యం అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి కేవలం జిహెచ్ఎంసి అధికారులు సిబ్బంది వారే కాకుండా



ప్రజలు స్వచ్ఛందంగా పారిశుద్ధ్య చర్యలు పాటించాలని కోరారు. స్వచ్ఛంద సంస్థలు, ఇండస్ట్రీస్ తమవంతుగా సి ఎస్ ఆర్ (కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ) క్రింద ముందుకు వచ్చి తమ వంతుగా పారిశుద్ధ మెరుగు దలకు అవసరమైన వస్తువులను ఇవ్వటానికి సహకరించాలన కోరారు. ఆరుష్ సుజుకి వారిలాగా వ్యాపారవేత్తలు ముందుకు వచ్చినట్లయితే అనేక బహిరంగ చెత్త వేయు ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవచ్చన్నారు. అదే విధంగా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు తమ తమ కాలనీలో బహిరంగం ప్రదేశాలలో చెత్త వేయకుండా కాలనీవాసులకు అవగాహన కల్పించాలని, వాట్సాప్ గ్రూప్ ద్వారా అందరికీ సమాచారం అందించాలని కోరారు. ఇందుకు వారే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని, కంట్రోల్ కానీ ఎడల రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉపవైద్యాధికారిని డాక్టర్ కే మంజుల, శానిటరీ సూపర్వైజర్ చింత శ్రీనివాస్, అరుష్ సుజుకి జనరల్ మేనేజర్ విశేష్ కుమార్ జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్మశాన వాటికలను శుభ్రంగా ఉంచండి

### తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** శ్మశాన వాటికలను శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం బాలాజి కాలనిలోని శ్మశాన వాటికను, బాలాజి కాలని, ఎల్.ఐ.సి.రోడ్డు, సంస్కృత విద్యాపీఠం, రిజర్వాయర్ కాలని తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేష్, నరసింహ ఆచారి, హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని శ్మశాన వాటికలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.



అన్ని ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. రిజర్వాయర్ కాలనిలో వాటర్ ట్యాంక్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి పరిశుభ్రమైన నీరు సరఫరా చేయాలని అన్నారు. కుక్కల బెడద ఎక్కువగా ఉందని పిర్యాదులు వస్తున్నాయి పరిష్కరించాలని వెటర్నరీ అధికారిని ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మధు, ఏసిపి బాలాజి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# కీసర డివిజన్ లో.. రెండు వేల కళ్యాణ లక్ష్మి చెక్కుల పెండింగ్



**నాగారం, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** గత కొన్ని నెలలుగా పెండింగ్లో ఉన్న కల్యాణ లక్ష్మి చెక్కులను వెంటనే పంపిణీ చేయాలని కీసర ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డికి బిజెపి నాయకుడు మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగారం మునిసిపాలిటీలో 80 చెక్కులు, కీసర ఆర్డిఓ డివిజన్లో సుమారు రెండు వేల చెక్కులు పెండింగ్లో ఉన్నాయని చంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటం, స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తి కావడంతో ప్రజలు గందరగోళ పరిస్థితిలో ఉన్నారని, రెండు పార్టీల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల చెక్కులు సకాలంలో పంపిణీ కాలేదని, ప్రభుత్వం త్వరగా స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి పేదల పెళ్లిళ్లకు ప్రభుత్వం ఇచ్చే డబ్బులకు ఎదురు చూస్తున్నారని, పేదల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందని పెండింగ్ లో వున్నా నిధుల చెక్కులను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ విషయంపై స్పందించిన ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి తగిన చర్యలు తీసుకుంటామని, సంబంధిత ఎంఆర్ఓలకు వెంటనే ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధవరం లక్ష్మి, నాగారం బీజేపీ అధ్యక్షుడు కొండబోయిన నాగరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకల కరపత్రాల ఆవిష్కరణ



**రంగ సాయి పేట, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల 42వ డివిజన్ రంగశాయిపేటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో ఈనెల 6న (ఆదివారం) జరుగు శ్రీ సీతారామల కళ్యాణం (శ్రీరామ నవమి) వేడుకలకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు అన్ని పూర్తి అయినట్లు తెలిపారు. భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా కూర్చోవడానికి చలువ పందిళ్లు, విద్యుత్తు, లైటింగ్, ఫ్యాన్లు, త్రాగునీరు మొదలగు ఏర్పాట్లన్ని పూర్తి అయ్యాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ జానకి రాముల కళ్యాణాన్ని కనులారా వీక్షించి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థలదాతలు ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ పులిగిల్ల వెంకట రామ నరసింహ శాస్త్రి, కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, వద్దిరాజు శ్యాంసుందర్రావు లక్ష్మీకాంతరావు ఆలయ ప్రధాన పూజారి తిరుమలగిరి శ్రీధరాచార్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, రామాలయ భజన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం స్మగ్లర్లకు జైలు శిక్ష


### ఒకొక్కరికి రూ.6లక్షల జరిమానా

### తీర్పు వెల్లడించిన ఎర్రచందనం ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి



**తిరుపతి, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ల చొప్పున జైలు శిక్ష తలా రూ.6 లక్షల జిరిమానా విధిస్తూ ఎర్రచందనం ప్రత్యేక కోర్టు శుక్రవారం తీర్పువెల్లడించింది. ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడంలో భాగంగా ఆర్ఎస్ఎస్టీఎఫ్ చీఫ్ ఎల్.సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణను అమలులో భాగంగా టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదై విచారణలో ఉన్న కేసులకు సంబంధించినసాక్ష్యాధారాలనుపగడ్బందీగానిరూపించి ముద్దాయిలకు శిక్ష పడేలా ప్రణాళికలు రూపొందించారు. అందులో భాగంగా క్రైమ్ నెంబరు 06-2020లో కరకంబాడి బీటు, తిరుపతి రేంజి పరిధిలో పట్టుబడ్డ ప్రకాశం జిల్లాకు చెందిన చెరబోయిన వెంకటరమణ, పింజరిమహబూబ్బాషాఇద్దరుముద్దాయిలుచేసిననేరం రుజువయ్యింది. దీంతో తిరుపతి ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహ మూర్తి ఒకొక్కరికి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.6లక్షల జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాల మేరకు వారిని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ముద్దాయిలకు శిక్ష పడేలా కృషి చేసిన సిబ్బందిని టాస్క్ ఫోర్సు ఉన్నతాధికారులు అభినందించారు. శేషాచలం రిజర్వు ఫారెస్టులో అత్యంత విలువైన సహజ సంపద ఎర్ర చందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేసే నేరస్తులకు ఈ తీర్పు ఒక హెచ్చరికగా పని చేస్తుందని టాస్క్ ఫోర్సు ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

## వృద్ధురాలి దగ్గర డబ్బులు కాజేసిన దొంగను అరెస్ట్




**వరంగల్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** వర్ధన్నపేట పట్టణంలో ఈ నేల 2వ తేదీన ఎస్ బి ఐ బ్యాంకులో నందనం భారతమ్మ అనే వృద్ధురాలు పెన్షన్ డబ్బులు మూడు లక్షలు డబ్బులు డ్రా చేసుకుని వెళుతున్న వృద్ధురాలి నుంచి డబ్బులు కాజేసిన బత్తిని విజయ్ కుమార్ అరెస్టు చేసి మూడు లక్షలు స్వాధీనం చేసినట్లు ఏసిపి నర్సయ్య వెల్లడించారు.

## 30 ఎకరాల భూమిని ప్రభుత్వానికి ఇచ్చిన కడియాల



విశాఖపట్నం, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్): గాజువాక కు చెందిన వ్యాపారవేత్త కడియాల రాజేశ్వరరావు ప్రభుత్వానికి ఎనిమిది కోట్ల విలువైన 30.4 ఎకరాల డి-పట్టా భూమిని తిరిగి ఇచ్చేశారు. ఆయన ఆ భూమిని కొనుగోలు చేసే సమయంలో అది డీ పట్టా భూమని తెలియక పోవడంతో అనకాపల్లి జిల్లాలో కొనుగోలు చేసిన ఈ భూమి వివరాలను కలెక్టర్ విజయకృష్ణన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ రాజేశ్వరరావును అభినందించారు.

## శోభయాత్ర బందోబస్తుపై సిపి వీడియో కాన్ఫరెన్స్






హైదరాబాద్, ఏప్రిల్ 4(నిఘా న్యూస్): ఈనెల ఆరవ తేదీన శ్రీరామనవమి శోభా యాత్రను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ పోలీసు అధికారులు, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గతంలో శోభా యాత్ర సందర్భంగా జరిగిన సంఘటనలు, బందోబస్తు ఏర్పాట్లపై సిపి అధికారులతో చర్చించి వారికి తగిన సూచనలు చేశారు. గురువారం శ్రీరామనవమి ఉత్సవ సమితి, ఇతర శాఖల అధికారులతో శ్రీరామనవమి శోభా యాత్ర విషయమై జరిగిన చర్చలు, ప్రధాన ఊరేగింపు మార్గంలో ఉన్న లోటు పాట్లను అధికారులకు సిపి వివరించారు. చిన్న ఊరేగింపుల అనుసంధానం అయ్యే కూడలి వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. మతపరమైన ప్రదేశాలు సమస్యాత్మకమైన ప్రాంతాలలో ప్రత్యేక అదనపు బలగాలను మోహరించాలని, నిరంతరం నిఘా కొనసాగించాలని పేర్కొన్నారు. ముందస్తు చర్యగా అధికారులు, సిబ్బంది ,సిటీలోని అన్ని జోనల్ కంట్రోల్ రూమ్ అధికారులు, స్పెషల్ బ్రాంచ్ అధికారులు అందరు ఇప్పటి నుండే అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ప్రత్యేకంగా శోభా యాత్రలో ఎలాంటి పిక్ పాకెటింగ్, చైన్ స్నాచింగ్‌లు జరగకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు సిపి విక్రమ్ సింగ్ మాన్, స్పెషల్ బ్రాంచ్ డిసిపి ఎస్.చైతన్య కుమార్ డిసిపి ఐటి సెల్ పుష్ప, వర్చువల్ గా జోనల్ డిసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఏసీపీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ధర్మాచరణ తోనే సమాజం పురోగతి

- తిరుపతి ధర్మ ప్రచార పరిషత్ నిర్వాహకులు డా.మల్లు వేంకటరెడ్డి
- ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



కర్నూలు, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్): సమాజంలో ఐకమత్యంతోపాటు అనురాగాన్ని, ఆత్మీయతలను పాదుకొల్పేది ఆధ్యాత్మికత మాత్రమేనని, అటువంటి ఆధ్యాత్మికతను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గోనెగండ్ల మండలం, అల్వాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై ధర్మ ప్రచారకులు డమాం జగదీశ్ చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రెడ్డిగారి వెంకట్రామిరెడ్డి, తిమ్మాపురం మురహర రెడ్డి, యు.సోమన్న, టైలర్ సోమన్న, కర్రెన్న, సి.నారాయణ, బోయ వెంకటేశ్వర్లు, కె.నారాయణరెడ్డి, జగదీష్, బి.జయరాముడు, బి.సోమిరెడ్డి, కౌలుట్ల, తులసి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రులపై...

# నమ్మకం పెరిగేలా సేవలు చేయాలి

### వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలి : మంత్రి సీతక్క



ములుగు, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్): పలు రకాల వ్యాధులతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తున్న రోగులకు వైద్యం అందిస్తున్న డాక్టర్లపై నమ్మకం కలిగే విధంగా వైద్య సేవలు అందించాలని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య సిబ్బంది కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి సమావేశ మందిరంలో జిల్లాలో పనిచేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్, మెడికల్ ఆఫీసర్స్, ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్, జిల్లా వైద్య నిపుణులు , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, సిబ్బందితో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలో రోగులకు అందిస్తున్న వైద్యం పై పి హెచ్ సి ల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సాధారణ ప్రజలే మనకు దేవుళ్ళుగా భావించి మానవీయ కోణంలో జనంతో మమేకమై ప్రజలు గుర్తించుకునేటట్లు, ప్రేమ ఆప్యాయతలతో మెరుగైన వైద్య సేవలు అందించాలని అప్పుడే సాధారణ ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ పట్ల నమ్మకం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్య సేవలు అందించిన పక్షంలో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించరనీ, రోగులు ప్రైవేట్ ఆసుపత్రులకు పోకుండా సేవలందించాలని అన్నారు. జిల్లాలో ములుగు, ఏటూరు నాగారంలో ప్రధాన ఆస్పత్రులు ఉన్నాయని, ప్రధాన ఆస్పత్రులతో పాటు ఇతర ఆసుపత్రులలో యువ వైద్యులు ఉన్నారని మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులపై గ్రామాలలో అవగాహన సదస్సు నిర్వహించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. అంతేకాకుండా జిల్లా పేరును వైద్య సేవలో రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ ఎండాకాలంలో ఏర్పడే ఆరోగ్య సమస్యలకు తగినన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలని,మందుల కొరత ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకు రావాలని నిధులను మంజూరు చేసి మందులను సమకూరుస్తామని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ జగదీశ్వర్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.మోహన్ లాల్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.చంద్రకాంత్ తోపాటు వైద్యులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందజేస్తాం

### తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది : మంత్రి సీతక్క



గోవిందరావుపేట, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్): ములుగు జిల్లా గోవిందరావు పేట మండలంలోని అమృత తండా, లక్ష్మీపూర్, కర్లపల్లి,చంద్రుతండా గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో గురువారం అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన రైతుల పంటపొలాలను తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్క పర్యటించి పరిశీలించారు. అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షానికి కోతకు వచ్చిన వరి ధాన్యం రాలిపోయి నీటి పాలు అయిందని వెంటనే పంట నష్టాన్ని అంచనావేసి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు సీతక్క ఫోన్ చేసి జరిగిన పంట నష్టాన్ని వివరించి నష్టపరిహారం ఇవ్వాలని కోరగా తక్షణమే స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు నష్టం వాటిల్లిన ప్రతి రైతుకు నష్ట పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భముగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నిన్న కురిసిన అకాల వర్షం వలన గోవిందరావుపేట మండలంలోని పలు గ్రామల్లోని కోతకు వచ్చిన వరి పంట వడగండ్ల వానకు ధాన్యం రాలిపోయి నీటి పాలు అయిందని, నీటిపాలు అయిన పంట పొలాలను పరిశీలించి వెంటనే వ్యవసాయ అధికారులకు పంట నష్టం అంచనా వేసి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే వ్యవసాయ శాఖ అలాగే రైతులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తామని, తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాది రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## రాజమండ్రిలో చిత్రకళా మహోత్సవం

రాజమండ్రి, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో శుక్రవారం చిత్రకళా మహోత్సవంను రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణంరాజు, ఆంధ్రప్రదేశ్ టూరిజం మినిస్టర్ కందుల దుర్గేష్, ఆంధ్రప్రదేశ్ టూరిజం చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్, ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత, సంస్కృతి చైర్మన్ పొడబాటి తేజస్విని, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర అధికారులు పాల్గొన్నారు. రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీ వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన చిత్రకళావీధిలో దేశం నలుమూలల నుంచి విచ్చేసిన కళాకారుల సృజనాత్మకను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం, రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్, ఇతర ప్రభుత్వ శాఖల వారు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని ఏర్పాటు చేసి యువతలో దాగి ఉన్న సృజనాత్మకమైన కళలను వెలికి తీసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

## నేతల చేతుల్లో బందీగా మారిన హైడ్రా

- తట్టి అన్నారం పరిధిలో విస్తృతంగా చెరువుల కబ్జా
- ప్రభుత్వ భూముల్లో భారీ షెడ్ల నిర్మాణం
- తహసిల్దార్ కు సిపిఎం నేతల ఫిర్యాదు



అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్): తట్టి అన్నారం లోని ప్రభుత్వ భూములు సర్వే నెం. 26,73,127లో కబ్జాకు గురవుతున్న భూములను రక్షించాలని గ్రామంలో చెరువులు, కుంటలను రక్షించాలని శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్టు తహసిల్దార్ సుదర్శన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ తట్టిఅన్నారం గ్రామంలో సర్వే నెం. 26, 73, 127, ప్రభుత్వ భూములు గత పది సంవత్సరముల నుండి రెవిన్యూ అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసినప్పటికీ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు కబ్జాలు చేస్తూ ఆక్రమించు కుంటున్నారు. కావున వెంటనే అట్టి భూమిని సర్వే చేసి కబ్జాదాల నుంచి రక్షించి ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ భూమిని రక్షించాలని కోరుతున్నాం అని అన్నారు. తట్టిఅన్నారంలో ఊర చెరువు, తట్టికాన చెరువు , జంగారెడ్డి కుంట , గాలకుంట, కుమ్మరి కుంట పూర్తిగా ధ్వంసం చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కబ్జాలకు పాల్పడుతున్నారని సంబంధిత అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన ఎవరూ పట్టించు కోవడంలేదని అన్నారు. హైడ్రా వచ్చిందని చెరువులు , కుంటలు రక్షిస్తారని ప్రజలు భరోసాతో ఉన్నారు. కానీ హైడ్రా కూడా రాజకీయ నాయకుల బంధిగా మారింది. కావున వెంటనే ఇట్టి చెరువుల, కుంటలను రక్షించి ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ గుర్తించి హద్దురాలు ఏర్పాటు చేయాలని అన్నారు. తట్టి అన్నారం, మత్తుగూడ సర్వే నెంబర్ 117 ప్రభుత్వ భూమిలో కొంతమంది వ్యాపారస్తులు కబ్జా చేసి కమర్షియల్ షెడ్డులు నిర్మిస్తున్నా అధికారులు చూసి చూడనట్టు ఉంటున్నారు. కావున వెంటనే ప్రభుత్వ భూములను, చెరువు కుంటలని సర్వే చేసి హద్దురాళ్ళు పాతి రక్షించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని లేనిచో పెద్ద ఎత్తున సంబంధిత కార్యాలయలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, గుండె శివకుమార్, వర్కాల ముత్యాలు, పారంద శీను, ఎం. శ్రీశైలం, ఆలేటి ఆటం ప్రణయ్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ను మరిపించేందుకు బిజెపి కుట్రలు

### ఏప్రిల్ 7 నుండి పల్లెపల్లెనా జై సంవిధాన్ అభియాన్ : కేఎల్ఆర్



పహాడీషరీఫ్, ఏప్రిల్ 4(నిఘా న్యూస్): దేశంలో ప్రధాని నరేంద్రమోడీ పాలన అప్రజాస్వామికంగా కొనసాగుతుందని జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమం ఇన్చార్జి వినోద్ అన్నారు. జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలో జరిగిన సమావేశంలో వినోద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం, అంబేద్కర్‌పై హోంమంత్రి అమిత్ షా సహ బీజేపీ చేస్తున్న అంతర్గత దాడి, దేశాన్ని ముక్కలు చేసే కుట్రపై కాంగ్రెస్ అగ్రనాయకత్వం దేశవ్యాప్తంగా ఓ ఉద్యమాన్ని చేపట్టిందని వినోద్ చెప్పారు. అంతకు ముందు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కులగణన చేసి తెలంగాణలో రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు కల్పించి సీఎం రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన అన్ని రాజకీయ అవకాశాలు ప్రతీ ఒక్కరికీ దక్కేలా కృషి చేస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. స్వాతంత్ర్య పితామహుడు గాంధీజీని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ని దేశం మరిచిపోయేలా బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రలు చేస్తుందని లక్ష్మారెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ దీప భాస్కర్ రెడ్డి, మాజీ మేయర్ పారిజాత, నియోజకవర్గ మైనార్టీ ఇన్చార్జి యూసుఫ్ ఖాద్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ జహంగీర్, మాజి కౌన్సిలర్లు కెంచె లక్ష్మీనారాయణ, బుడుమాల యాదగిరి, నాయకులు అబ్దుల్లా బారి, మన్న రవి, నవీన్ గౌడ్, యంజాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఆపరేషన్ కగార్

- చత్తీస్గఢ్‌లో ఆదివాసి జాతి హననాన్ని ఆపాలి
- కార్పొరేట్లకు అడవులను కట్టబెట్టేందుకు బిజెపి యత్నం
- ఏప్రిల్ 8న ఇందిరా పార్క్ వద్ద ప్రజా ధర్నా
- న్యూడెమోక్రసీ రంగారెడ్డి జిల్లా సభ్యులు వై. మహేందర్




చేవెళ్ల, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్): ఛత్తీస్ ఘడ్‌లో ఆదివాసి జాతి అననాన్ని ఆపాలని ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ దగ్గర ధర్నా చౌక్ లో ఏప్రిల్ 8న తలపెట్టిన ప్రజా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని న్యూడెమోక్రసీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు వై. మహేందర్ తెలిపారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు వై. మహేందర్ ఆధ్వర్యంలో ప్రజా ధర్నా కార్యక్రమం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వై.మహేందర్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండకు తెగబడుతున్నాయని అన్నారు. చత్తీస్గడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్య గావిస్తున్నారని విమర్శించారు. ఈ హత్యకాండను ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు, మేధావులు, ఆలోచనపరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలని కోరారు. దేశంలో ఇప్పటికె ప్రభుత్వ రంగాలను కర్పొరేట్ కు కట్టబెట్టారని, నేడు అడవి సంపదను అదానికి అప్పగించడానికి 2026 మార్చి నాటికి అడవుల నుండీ ఆదివాసులను గెంటి వేయడానికి ఆఫరేషన్ కగార్‌ను తీసుకొచ్చిందని పేర్కొన్నారు. దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసి ప్రజానీకం జల్, జంగిల్, జమీన్ ఇజ్జత్ హమారా హై అంటూ అడవిని, అడవిలోని సహజ సంపదలను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల విరోచిత పోరాటంపై క్రూర మరణకాండను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ కగార్ భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా తీసుకువచ్చారని వెంటనే ఉపసంహరించుకొని, అడవులను కాపాడాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అడవులను, అటవీ సంపదను కట్టబెట్టే ఒప్పందాలనేటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా తెలంగాణ శాసనసభలో తీర్మానం చేసి ఆదివాసి జాతి రక్షణ కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, ఏఐకేఎంఎస్ చేవెళ్ల డివిజన్ నాయకులు కొజ్జంకి జైపాల్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు న్యాలట అశోక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## భర్తను హత్య చేసిన స్వప్న రిమాండ్‌కు తరలింపు

### ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్



ఏటూరు నాగారం, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్): మండలంలోని రొయ్యూరు గ్రామానికి చెందిన మండపు సమ్మయ్య ను భార్య స్వప్న మద్యం మత్తులో హత్య చేసినట్టు స్వప్న స్వయంగా ఒప్పుకున్నందున శుక్రవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. కాగా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టడం జరిగిందని,భార్య భర్తలు ప్రతిరోజూ నిత్యం మద్యానికి బానిసై తరచూ గొడవ పడుతూ ఉండేవారూ మద్యం మత్తులో భర్తను తీవ్రంగా కర్రతో కొట్టడంతో చనిపోవడం జరిగింది అన్నారు. మద్యానికి మత్తు పదార్థాలకు బానిసలై క్షణకావేశంలో మత్తులో ఉండి వారు ఏం చేస్తున్నారో వారికి తెలియని పరిస్థితి చోటు చేసుకుంటుంది. ఏజెన్సీ గ్రామీణ ప్రాంత ప్రజలు యువత చెడు అలవాట్లకు మద్యానికి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని బంగారు భవిష్యత్తును తమ చేతులారా నాశనం చేసుకోవద్దని ఎస్సై, సీఐ లు అన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు గుడుంబా మహమ్మారిని అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మత్తు పదార్థాలు గుడుంబా విక్రయించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com